సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి
గ్రేటర్ హైదరాబాద్
బుధవారం 22 మే 2024 పేజీలు 8


## అమ్మ ఆదర్శ పాఠశాలల్లో చేపట్టిన పనులను

# త్వరగా పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః ప్రభుత్వ పాఠశాలల్లో మౌళిక సౌకర్యాలు కల్పించి ప్రైవేట్ కంటే మెరుగ్గా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దడం జరుగుతుందని హైదరాబాద్ జిల్లా కలెక్టరు అనుదీప్ దురిశెట్టి అన్నారు. మంగళవారం హైదరాబాద్‌లో అమ్మ ఆదర్శ ప్రభుత్వ పాఠశాలల్లో చేపట్టిన పనులను ఆయన డి.ఈ.ఓ. కె. రోహిణి,టి.జి.ఈ.డబ్ల్యు.ఐ.డి. ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ షఫీమియా,అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులతోకల్సి ఆయన పరిశీలించారు. సైఫాబాద్,మాదన్నపేటలోని ఏరుకల బస్తీ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలను సందర్శించి,అందులో చేపట్టిన పనులను పరిశీలించారు. పాఠశాలల్లో పార్కింగ్,మంచి టైల్స్‌తో ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు. పనులను త్వరగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌లను ఆదేశించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులతో మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను ప్రైవేట పాఠశాలలకంటే మెరుగ్గా తీర్చిదిద్దుతున్నామని, తల్లిదండ్రులు,తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకు పంపేలా కమిటీ సభ్యులు,విద్యార్థుల తల్లిదండ్రులను ప్రోత్సహించాలని, ఏమైన సమస్యలు ఉంటే తనకు చెప్పాలని జిల్లా కలెక్టరు తెలిపారు. అనంతరం కలెక్టరు మలక్‌పేట్‌లోని ప్రభుత్వ అంధుల బాలికల ఉన్నత పాఠశాలలో చేపట్టిన పనుల పురోగతిని పరిశీలించారు. పాఠశాలల్లో ఫ్యాన్స్,ట్యూబ్స్,కంప్యూటర్ రూమ్,టాయిలెట్స్‌ను పరిశీలించి చిన్న,చిన్న రిపేర్లను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. పాఠశాలల్లో శిథిలావస్థలో ఉన్న పాత భవనంను తొలగించి,మున్సిపల్ అధికారులను సూచించారు.

మిగతా 3లో

# బస్తీల్లో కార్పొరేటర్ పాదయాత్ర



హిమాయత్ నగర్ ,మేజర్ న్యూస్ : ప్రజా సమస్యల పరిష్కారం కోసం కార్పొరేటర్ జి.మహాలక్ష్మి రామన్ గౌడ్ మంగళవారం డివిజన్ లో పాదయాత్ర చేశారు. హిమాయత్ నగర్ లోని ఇంద్రా నగర్, మదీనా గల్లి,జండా గల్లి లలో పర్యటించి సమస్యలు తెలుసు కున్నారు. ప్రజలు అందించిన వినతి పత్రాలను అందు కున్నారు. వెంటనే సంబంధిత అధికారు లతో మాట్లాడి సమస్యలను పరిష్క రించా లని ఆ దేశించారు .సమస్యలు పునరా వృతం అయితే సహించేది లేదనీ హెచ్చరించారు.

### టిజి బిపాస్‌లో వచ్చిన దరఖాస్తుల పరిష్కారం

# వేగవంతం చేయాలి

- కమిషనర్ రోనాల్డ్ రోస్
- భవన నిర్మాణ అనుమతుల దరఖాస్తులను నిర్ణీత కాల వ్యవధిలో పూర్తి చేయాలి






హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): టౌన్ ప్లానింగ్ శాఖ అధికారులు టీజీ బి పాస్ లో వచ్చిన దరఖాస్తులను నిర్ణీత సమయంలో పరిష్కరించాలని జిహెచ్ఎంసి కమిషనర్ రోనాల్డ్ రోస్ అన్నారు. మంగళవారం జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయం పన్వర్ హాల్ లో టౌన్ ప్లానింగ్ శాఖ అధికారులతో ఆయా అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ... ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలిగించకుండా టీ జి బి పాస్ కింద వచ్చిన బిల్డింగ్ పర్మిషన్ లకు సంబంధించి దరఖాస్తు లను జాప్యం చేయకుండా వేగవంతంగా పరిష్కరించాలన్నారు. నిర్ణీత కాల వ్యవధిలో టౌన్ ప్లానింగ్ అధికారులు నిబంధనల మేరకు అర్హత గల దరఖాస్తులను అప్రూ చేయాలని సూచించారు. ఏదో ఒక కారణంతో రిజెక్ట్ చేయడం సరికాదన్నారు. షార్ట్ ఫాల్స్ రేజ్ చేస్తున్నది ఎక్కువగా ఉంటున్నట్లు దృావిష్టికి వచ్చిందన్నారు. పెండింగ్ దరఖాస్తు లను, ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ అన్నింటిని నిబంధనల మేరకు పరిష్కరించాలని సూచించారు. అనుమతుల విషయంలో పలు చోట్ల నుండి ఫిర్యాదులు వస్తున్నాయన్నారు. గత నాలుగైదు నెలల్లో షార్ట్ ఫాల్స్, రిజెక్ట్ చేసిన దరఖాస్తుల వివరాలు అందించాలని కోరారు. ఈ విషయంలో టౌన్ ప్లానింగ్ అధికారులు పని తీరును మెరుగు పర్చుకోవాలన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ ఏసీపీ వారీగా ఉన్న షార్ట్ ఫాల్స్, రిజెక్ట్ అయిన దరఖాస్తుల వివరాలు, పెండింగ్ లో ఉన్న దరఖాస్తుల వివరాలు సర్కిల్ వారీగా సమీక్షించారు. ఇన్స్టాంట్ రిజిస్ట్రేషన్ల, ఇన్స్టెంట్ అప్రూవల్ దరఖాస్తుల సంబంధించి జాప్యం జరగరాదని, క్షేత్రస్థాయిలో పరిశీలించిన పిమ్మట ఆమోదించాలని సూచించారు. కమర్షియల్ అనుమతులకు సంబంధించి క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలని తెలిపారు.శిథిలావస్థలో ఉన్న భవనాలను గుర్తించాలని, ప్రతి గల్లీ గల్లీ కి వెళ్లి చూడాలని, సెల్లార్ లను పరిశీలించాలని సూచించారు. వర్షాలతో ఎలాంటి ఆస్తి, ప్రాణ నష్టం జరగకుండా ముందస్తు తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమీక్షా సమావేశంలో జిహెచ్ఎంసి చీఫ్ సిటీ ప్లానర్ రాజేంద్ర ప్రసాద్ నాయక్, సి పీ లు, ఏసీపీలు, సెక్షన్ ఆఫీసర్ లు, టౌన్ ప్లానింగ్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## కాల్టెక్స్ ఎ లూబ్రికెంట్స్ బ్రాండ్ అంబాసిడర్గా ప్రముఖ క్రికెట్ ఆటగాడు రవీంద్ర జడేజా




హైదరాబాద్, మేజర్న్యూస్: కాల్టెక్స్ లూబ్రికెంట్స్, ప్రముఖ భారత క్రికెటర్ రవీంద్ర జడేజాను బ్రాండ్ అంబాసిడర్గా నియమించుకోవడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తోంది. ఈ వ్యూహాత్మక ప్రచారం ద్వారా, భారతదేశం అంతటా కాల్టెక్స్ లూబ్రికెంట్స్ దృశ్యమానతను పెంచడానికి, క్రికెట్లో జడేజాకు ఉన్న జనాదరణను ఉపయోగించుకుని బ్రాండ్ ట్యాగ్లైన్ అయిన 'కాల్టెక్స్ యాని కమిట్మెంట్'తో ప్రచారం చేయడమే బ్రాండ్ తన లక్ష్యంగా పెట్టుకుంది. షెవ్రన్ బ్రాండ్ ఇంటర్నేషనల్ ఎల్ ఎల్సితో ఉన్న లైసెన్సింగ్ ఒప్పందం ద్వారా హెపిసిఎల్ భారతదేశంతో కాల్టెక్స్ లూబ్రికెంట్స్కి మార్కెటింగ్ చేస్తోంది. కాల్టెక్స్ హెరిటేజ్, అంతర్జాతీయ గుర్తింపు అలాగే వినూత్న సాంకేతిక పనితీరు, వీరిని ప్రపంచపు లీడింగ్ ఆయిల్, గ్యాస్ బ్రాండ్లలో ప్రత్యేక స్థానంలో నిలబెట్టాయి. రవీంద్ర జడేజా తన రంగంలో అద్భుత నైపుణ్యాలకు ప్రఖ్యాతి గాంచిన వ్యక్తి, ఇంకా 2023 క్రికెట్ ప్రపంచ కప్ సమయంలో ఆటలో అగ్రస్థానంలో ఉన్నారు. క్రికెట్ ఆట పట్ల అతనికి ఉన్న గొప్ప అంకితభావం, కాల్టెక్స్ లూబ్రికెంట్స్ వారి అత్యుత్తమ క్వాలిటీ వాగ్దానం, పనితీరు,త విశ్వసనీయతను మారుమోగేలా చేస్తుంది. కాల్టెక్స్ ప్రీమియం ఉత్పత్తుల గురించి ప్రచారం చేసే లక్ష్యంతో జడేజా ఇప్పుడు మార్కెటింగ్ ప్రచారాల సిరీస్లో భాగస్వామిగా ఉంటూ, వాహనాలు, యంత్రాల కోసం ప్రీమియం-క్వాలిటీ లూబ్రికెంట్ల ప్రాముఖ్యతను నొక్కిచెబుతున్నారు. భారతదేశంలోని కాల్టెక్స్ లూబ్రికెంట్స్లో షెవ్రన్ వారి హవోలిన్, డెలో బ్రాండెడ్ లూబ్రికెంట్ ఉత్పత్తులు ఉన్నాయి. షెవ్రన్ ఇంటర్నేషనల్ ప్రొడక్ట్స్ (ఐపి) మార్కెటింగ్, సేల్స్ సపోర్ట్ జనరల్ మేనేజర్ మార్క్ బౌచెల్జ్ ఇలా చెప్పారు, రవీంద్ర జడేజాను భారతదేశంలో కాల్టెక్స్ లూబ్రికెంట్స్ బ్రాండ్ అంబాసిడర్గా స్వాగతిస్తున్నందుకు మేము సంతోషిస్తున్నాము అన్నారు. అతని విజయగాథతో పాటు, ఆట పట్ల అతనికి ఉన్న శ్రద్ధ, అంకితభావం, కాల్టెక్స్ బ్రాండ్కు ఉన్న విలువలతో సరిగ్గా సరిపోతాయి. అతని మద్దతుతో, మేము భారతదేశం అంతటా విస్తృతంగ ఉన్న ప్రేక్షకులను చేరుకొని, మా కస్టమర్లకు ఆల్ రౌండర్ లూబ్రికెంట్ ప్రొవైడర్గా కాల్టెక్స్ స్థానాన్ని బలోపేతం చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నాము.

రవీంద్ర జడేజా ఈ కలయిక గురించి తన ఉత్సుకతను వ్యక్తం చేస్తూ, నిబద్ధత, దాని ఆల్రౌండ్ సామర్థ్యాలకు ప్రత్యేకమైన కాల్టెక్స్ బ్రాండ్తో కలిసి పని చేస్తున్నందుకు సంతోషంగా ఉంది. నేను కాల్టెక్స్ లూబ్రికెంట్స్లకుఅలాగే వారి అద్భుతమైన పనితీరుకు గుర్తింపును తీసుకురావడానికి పని చేస్తాను, వినియోగదారులు వారి వాహనాలకు సరైన దానిని ఎంచుకునేలా ప్రోత్సహిస్తాను అన్నారు. హిందూస్తాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ (హెచ్పిసిఎల్) గురించి చెప్పాలంటే, దీనిని జూలై 1974లో మహారాష్ట్ర సెంట్రల్ పబ్లిక్ సెక్టార్ ఎంటర్ప్రైజ్ వారు స్థాపించారు. పెట్రోలియం ఉత్పత్తులను శుద్ధి చేసి, మార్కెటింగ్ చేయడంలో ముఖ్య పాత్ర పోషిస్తూ, భారతదేశంలో గణనీయమైన మార్కెట్ వాటాను కలిగి ఉంది. ముంబై మరియు విశాఖపట్నంలోని రిఫైనరీలతో, దేశంలోనే అతిపెద్ద ల్యూబ్ రిఫైనరీని కూడా కలిగి ఉంది. జాయింట్ వెంచర్ కంపెనీల ద్వారా, ఇది భటిండా, మంగళూరులో రిఫైనరీలను నడుపుతోంది. కార్పొరేషన్ అతి పెద్ద మార్కెటింగ్ నెట్వర్క్, విస్తృతమైన పైప్లైన్ మౌలిక సదుపాయాలను కలిగి ఉంది. దాని అనుబంధ సంస్థ ద్వారా పరిశోధన ఉత్పత్తిలో నిమగ్నమై ఉంది. అంతేకాకుండా, వారి పరిశోధన అభివృద్ధి కేంద్రం, బెంగళూరులోని 'గ్రీన్ సెంటర్', కార్యకలాపాల మెరుగుదల, ఆవిష్కరణలకు మద్దతు ఇస్తుంది. తన కార్యక్రమాల ద్వారా పర్యావరణ పరిరక్షణ, స్థిరమైన అభివృద్ధి, సామాజిక సుసంపన్నతకు గట్టిగా కట్టుబడి ఉంది. షెవ్రన్ ప్రపంచంలోని ప్రముఖ సమీకృత ఇంధన సంస్థలలో ఒకటి. మరింత సంపన్నమైన, స్థిరమైన ప్రపంచాన్ని సాధించడానికి సరసమైన, విశ్వసనీయమైన అలాగే ఎల్లప్పుడు స్వచ్ఛమైన శక్తి అవసరమని మేము నమ్ముతున్నాము. షెవ్రన్ ముడి చమురు, సహజ వాయువును ఉత్పత్తి చేస్తుంది; రవాణా ఇంధనాలు, లూబ్రికెంట్లు, పెట్రోకెమికల్స్, అడిటివ్స్ను తయారు చేస్తుంది. మా వ్యాపారం, పరిశ్రమను మెరుగుపరిచే సాంకేతికతలను అభివృద్ధి చేస్తుంది. మేము మా కార్యకలాపాలలో కార్బన్ తీవ్రతను తగ్గించడం అలాగే మా సాంప్రదాయ వ్యాపార మార్గాలతో పాటు తక్కువ కార్బన్ సంబంధిత వ్యాపారాలను పెంచడంపై దృష్టి సారిస్తున్నాము. కాల్టెక్స్ లూబ్రికెంట్స్, షెవ్రన్ బ్రాండ్లలో ఒకటి, మోటారు అయిల్స్, అనుబంధ ఉత్పత్తులను ఉత్పత్తి చేసి, పంపిణీ చేయడంలో గ్లోబల్ లీడర్గా ఉంది. 80 సంవత్సరాలుగా, కాల్టెక్స్ ప్రపంచ స్థాయిలో నాణ్యమైన లూబ్రికెంట్లను తయారు చేసి, మార్కెటింగ్ చేస్తోంది. కాల్టెక్స్, దాని మాతృ సంస్థ వనరులు, సాంకేతికతతో కలిసి, షెవ్రన్ ప్రీమియం క్వాలిటీ లూబ్రికెంట్లను ఉత్పత్తి చేస్తోంది. స్థానిక వ్యాపార పరిస్థితులపై మాకున్న పరిజ్ఞానం, విస్తృత శ్రేణి దేశాలలో కార్యకలాపాలు నిర్వహించడంలో మా విస్తృత అనుభవం ప్రపంచ స్థాయిలో స్థానిక పరిజ్ఞానాన్ని అందిస్తాయి. అత్యుత్తమ-నాణ్యత ఉత్పత్తులను అందించడం, సాంకేతిక ఆవిష్కరణల ఎల్లలు దాటి అభివృద్ధి చేయడంలో గొప్ప చరిత్ర కలిగి, కాల్టెక్స్ భారతదేశంలో లూబ్రికెంట్లను శ్రేష్ఠతను పునర్నిర్వచించేందుకు సిద్ధంగా ఉంది.

### సంవత్సరానికి 72 టన్నుల భారీ ఫోర్జింగ్ ఉత్పత్తులను ఉత్పత్తి చేయగల

## మూడు ఫోర్జింగ్ లైన్లను కొనుగోలు చేసిన బిఎఫ్ఐఎల్




హైదరాబాద్, మేజర్న్యూస్: బాలు ఫోర్జ్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ బిఎఫ్ఐఎల్ క్రాంక్ షాఫ్టులు ఫోర్జింగ్, విడిభాగాల తయారీలో నిమగ్నమై ఉన్న ఒక ప్రముఖ ప్రెసిషన్ ఇంజినీరింగ్ కంపెనీ, 72,00 టన్నుల ఉత్పత్తి చేయగల హ్యామర్స్ ప్రెస్ల కలయికలో మూడు ఫోర్జింగ్ లైన్లను కొనుగోలు చేసినట్లు ప్రకటించింది. మంగళవారం హైదరాబాద్లో విడుదల చేసిన ప్రెస్ నోట్లో కంపెనీ ఈ విషయాన్ని వెల్లడిస్తూ, కొత్తగా కొనుగోలు చేసిన ఈ ఫోర్జింగ్ లైన్లు కర్ణాటకలోని బెలగావిలో రాబోయే తయారీ క్యాంపస్లో జరుగుతున్న ప్రెసిషన్ ఇంజినీరింగ్ విస్తరణతో సజావుగా కలిసిపోతాయని, తద్వారా బిఎఫ్ఐఎల్ ఇంటిగ్రేటెడ్ వన్-స్టాప్ సొల్యూషన్ ప్రొవైడర్గా మారుతుందని పేర్కొంది. క్లిష్టమైన పరిశ్రమలు రైల్వేలు, రక్షణ, చమురు గ్యాస్, మైనింగ్, ఏరోస్పేస్, రక్షణ, అల్యూమినియం ప్రపంచవ్యాప్తంగా ఇతర ముఖ్యమైన ఖచ్చితత్వ పరిశ్రమలు కోసం అధునాతన మ్యాచింగ్ పరిష్కారాలు. కొత్త ఫోర్జింగ్ యూనిట్ మెర్సిడెస్ బెంజ్ యొక్క ఇటీవల కొనుగోలు చేసిన ప్రెసిషన్ మ్యాచింగ్ యూనిట్తో సజావుగా అనుసంధానించబడుతుంది. ఇది మా ఉత్పత్తి ఇంజినీరింగ్ను మరింత బలోపేతం చేస్తుంది క్రిటికల్ ఇంజనీరింగ్ సేఫ్టీ కాంపోనెంట్స్ పరిశ్రమలో పనిచేస్తున్న గ్లోబల్ మేజర్లకు మా ఖచ్చితమైన ఉత్పత్తి ఆఫర్లను ఒకే పైకప్పు క్రింద ఎండ్-టు-ఎండ్ సొల్యూషన్లతో పెంచుతుంది. ఈ ఫోర్జింగ్ యూనిట్లో 16-టన్నుల క్లోజ్డ్-డై ఫోర్జింగ్ సుత్తి ఉంది, ఇది దేశంలోనే అతిపెద్దది. 800-900 కిలోల వరకు ఫోర్జింగ్లను ఉత్పత్తి చేయగల సామర్థ్యాన్ని కలిగి ఉంది. ఈ సామర్థ్యం 10-టన్నుల క్లోజ్డ్-డై ఫోర్జింగ్ హామర్ లైన్, 8,000-టన్నుల సామర్థ్యం గల మెకానికల్ ఫోర్జింగ్ ప్రెస్తో మరింత మెరుగుపరచ బడు తుంది. ఈ సౌకర్యాలతో, ఇది ఇంజనీరింగ్ క్లిష్టమైన పరిశ్రమ లలో --ఆయిల్ అండ్ గ్యాస్, ఏరోస్పేస్, డిఫెన్స్, రైల్వేస్, మైనింగ్, అల్యూమినియం, ఆటో పార్ట్ మాన్యుఫ్యాక్చరింగ్, అనేక ఇతర క్లిష్టమైన పరిశ్ర మలు మా ఉనికిని ముందుకు తీసుకువెళుతోంది. ఈ సముపార్జన మా క్లిష్టమైన ఇంజనీరింగ్ ఉత్పత్తుల పోర్ట్ఫోలియోను బలపరుస్తుంది, విస్తరిస్తుంది. అల్లాయ్ మిక్సింగ్ మెటల్ కాంబినేషన్లలో సామర్థ్యాలను మెరుగుపరుస్తుంది. ఆ పత్రికా ప్రకటనలో తెలిపింది . ఇది అల్యూమినియం నుండి టైటానియం వరకు వివిధ మిశ్రమాల నుండి ఉత్పత్తులను రూపొందించడంలో మాకు ప్రత్యేకమైన బలాన్ని అందిస్తుంది, ఇది తన ఉత్పత్తిని క్రిటికల్ ఇంజనీరింగ్ ఉత్పత్తుల కోసం ప్రధాన వృద్ధి పరిశ్రమలకు విస్తరించడానికి, ఉత్తర అమెరికా, యూరప్, ఆసియా, మధ్యప్రాచ్య ప్రాంతాలు. అంతటా మేము అందించే మార్కెట్లు మరింతగా స్వాధీనం చేసుకోవడానికి వీలు కల్పిస్తుంది.

## నేడు పలు ప్రాంతాలలో విద్యుత్ నిలిపివేత

నిజాంపేట్ మేజర్ న్యూస్ : విద్యుత్తు తీగలకు అడ్డుగా వస్తున్న చెట్ల కొమ్మల ను తొలగించే కార్యక్ర మంలో భాగంగా నేడు మధ్యాహ్నం 2 గంటల నుండి 3.30 గంటల వరకు 33/11కేవీ అలీప్ ఎస్ఎస్ నుండి వెలువడే 1.11కేవీ ఆర్ జి కే ఫీ డర్ 03.30 గంటల నుండి 05.00 గంటల వరకు 33/ 11కేవీ అలీప్ ఎస్ఎస్ నుండి వెలువడే 11కేవీ డాక్టర్ కాలనీ ఓ హెచ్ ఫీడర్ లో వాసవి లేఅవుట్, న్యూ విజేత సూపర్ మార్కెట్ ఏరియా, ఆర్ జి కే రోడ్, శిల్పా లేఅవుట్ మొత్తం వైశా ల్యం, కెనరా బ్యా ంక్ ఏరియా, డాలర్ హోమ్స్ ప్రాంతాలలో విద్యుత్ సరఫరా ప డుతుందని, ప్రజలు సహకరిం చాలని ప్రగతి నగర్ ఏఈ డి. సమ్మయ్య విజ్ఞప్తి చేశారు.

## సినీహీరో మురళీమోహన్కు 'కృష్ణ'లైఫ్ టైమ్ అచీవ్మెంట్ అవార్డు ప్రదానం



ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్న్యూస్ ః శృతిలయ ఫౌండేషన్ గాయని ఆమని , సీల్వెల్ కార్పొరేషన్ బండారు సుబ్బారావు ఆధ్వర్యంలో సినీసంగీత విభావరి రవీంద్రభారతిలో జరిగింది.సీల్వెల్ సినీ సుస్వరాలు-56 వీనుల విందుగా సాగాయి.ప్రముఖ హీరో మురళీమోహన్కు 'కృష్ణ'లైఫ్టైమ్ అచీవ్మెంట్ అవార్డును ప్రదానం చేసారు. రేలంగి నరసింహారావుకి 'దాసరి' దర్శక శిరోమణి పురస్కారాన్ని, యువదర్శకుడు డా.బొమ్మకు మురళీకి' ఏఎన్ఆర్ ' యువ స్ఫూర్తి పురస్కారం -ప్రదానం చేసారు. రవీంద్రనాథ్ ఠాగూర్ జయంతిని పురస్కారించుకుని 100మంది గాయనీ గాయకులచే జనగణమణ జాతీయ గీతాలాపన నిర్వహించారు. సాంస్కృతిక శాఖామంత్రి జూపల్లి కృష్ణారావు, జతేందర్రెడ్డి, కోలేటి దామోదర్ ,రామకృష్ణ, ఎస్సి శ్రీనివాస్,డా. ఆనందరావు ,డా.కుసుమభోగరాజు,మహ్మద్ రఫీ తదితరులు అతిథులుగా పాల్గొన్నారు.ప్రఖ్యాజయశ్రీ,కే.నిహారికా సాయిగౌడ్ ,ఏ.శివజ్యోతి పాల్గొన్నారు.

## గుర్తు తెలియని యువకుని దారుణ హత్య

రహ్మత్నగర్ , మేజర్ న్యూస్.. గుర్తు తెలియని యువకుడు దారుణ హత్యకు గురి అయిన ఘటన బోరబండ పోలీసుస్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. అందిన సమాచారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. పీఎస్ పరిధిలోని కార్మికనగర్లో గల నిమ్స్మే గ్రౌండ్ లో యువకుడి మృతదేహాన్ని గుర్తుంచిన అక్కడి వాచ్మెన్ ఇచ్చిన సమాచారం మేరకు ఎస్ఆర్నగర్ ఏసీపి వెంకటరమణ, ఇన్స్పెక్టర్ వీరశేఖర్ ఘటనా స్థలానికి చేరుకొని క్లూస్ సేకరించిన అనంతరం కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్ట్మార్టం నిమ్మిత్తం గాంధీహాసుపత్రికి తరలించారు. విచారించిన అనంతరం పోలీసులు వివరాలు తెలియజేస్తు వనపర్తి జిల్లా కందూర్ గ్రామంకు చెందిన చుక్క చెన్నయ్య ఎలియాస్ తరుణ్ తేజ (28) వెంకట్గిరిలో నివాసం ఉంటు మేకప్ ఆర్టిస్ట్గా పనిచేస్తున్నాడు

### నగర సి.సి.ఎస్.విభాగం ఏసిపి ఉమామహేశ్వర్రావు అక్రమ ఆస్తులపై ఏసిబి అధికారుల సోదాలు

సిటీబ్యూరో,మేజర్న్యూస్ః ఆదాయానికిమించి ఆస్తులు కలిగి ఉన్నారనే ఆరోపణలు ఏదుర్కొంటున్న నగర సి.సి.ఎస్.విభాగంలో ఏ.సి.పి.గా విధులు నిర్వహిస్తున్న ఉమా మహేశ్వర్రావును అవినీతి నిరోధక శాఖ అధికారులు మంగళవారం ఆశోక్నగర్లోని ఆయన ఇంటిమీద దాడులు నిర్వహించడమేగాక, తెలంగాణ,ఆంధ్ర రాష్ట్రాల్లోని పలు ప్రాంతాల్లో 10 చోట్ల ఏక కాలంలో ఇళ్లల్లో సోదాలు నిర్వహించారు. దీంతో నగర పోలీస్ కమీషనరేట్ విభాగంలో ఈ వార్త తీవ్ర సంచలనం సృష్టించింది.

ఈ సందర్భంగా ఏ.సి.బి. అధికారులు ప్రత్యేకంగా ఏ.సి.పి. ఉమామహేశ్వర్రావుకుగల ఆస్తుల వివరాలు,సర్వీసు రికార్డు,ఆర్థిక లావాదేవీలను ప్రత్యేకంగా పరిశీలిస్తున్నారు. హైదరాబాద్ నగరంలోని ఆరు చోట్ల,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఆయన సమీప బంధువుల,స్నేహితుల ఇళ్ళపైకూడ ఏ.సి.బి. అధికారులు దాడులు నిర్వహించినట్లు తెలిసింది. ఏ.సి.పి. గతంలో మూడుసార్లు సస్పెండ్ అయిన ఘనమైన చరిత్ర ఉందని,సాహితీ ఇన్ఫ్రా రియల్ ఏస్టేట్ వారి రూ.1800కోట్ల స్కామ్లో సి.సి.ఎస్.లో ఉమామహేశ్వర్రావువే విచారణ అధికారిగా వ్యవహారిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఈ స్కామ్లో ఆయన నిందితులతో చేతులుకల్పి పెద్ద మొత్తంలో అవినీతికి పాల్పడినట్లు బాధితు లనుం చి తీవ్ర ఆరోపణలు వినవస్తున్నాయి. అంతేగాక గతంలో ఇబ్రహీంపట్నం డివిజన్ ఏ.సి..పి.గా విధులు నిర్వహించిన సమయంలోకూడ పలు భూములకు సంబంధించిన వివాదాల కేసుల్లోకూడ నిందితుకు సహకరించి,అక్రమాలకు పాల్పడినట్లు స్థానికంగా గతంలో తీవ్ర ఆరోపణలు వినవచ్చాయి. ఏ.సి.పి. అధికా రుల దాడిలో రూ.60లక్షల నగదుతోపాటు భారీగా బంగారం,వెండి అభర ణాలను స్వాధీనం చేసుకున్నారు. భూమి కొనుగోలు పత్రాలుకూడ లభ్యమ య్యాయి. ఈ భూముల డాక్యుమెంట్లు ఏవ రేవరి పేరిట ఉన్నది, ఈ భూముల్లో ఏ.సి.పి. ఉమామహేశ్వర్రావు వాటా ఏంతమేరకు ఉందో ఏ.సి.బి. అధికారులు పూర్తి వివరాలను సేకరిస్తున్నారు. సి.సి.ఎస్. విభాగానికి చెందిన ఏ.సి.పి. అధికారి ఉమామహేశ్వర్రావు ఏకంగా ఏ.సి.బి. అధికారులకు చిక్కడ ంతో, ఆయన అక్రమ సంపాదనమీద ఏ.సి.బి. అధికారులు మూకుమ్మడిగా ఆయనకు సంబంధించిన ఇళ్ళమీద,వారి బంధువు,మిత్రుల ఇళ్ళల్లో పెద్ద ఏత్తున సోదాలు చేపడుతున్నారు. ఆదాయానికి మించి ఏ.సి.పి. అక్రమంగా ఆస్తులు సం పాదించడంతో ఏ.సి.బి. అధికారులు ఆకస్మాత్తుగా రంగంలోకి దిగి, ఏ.సి .పి.కి సంబంధించిన అక్రమ ఆస్తులపై పూర్తి దృష్టిని కేంద్రీకరించినట్లు తెలిసింది.

సూర్య


## నేడు పలు ప్రాంతాలకు విద్యుత్ సరఫరా అంతరాయం

నిజాంపేట్ మేజర్ న్యూస్ : నేడు రాజీవ్గాంధీనగర్ 11కేవీ ఫీడర్ ఉదయం 11 నుండి మధ్యాహ్నం 12-30 వరకు రాజీవ్గాంధీనగర్, గుల్మోహర్, మావిల్లాస్ లోఅలాగే వోల్వో 11కెవి ఫీడర్స్ 13-30 గం నుండి 15-00 గం వరకు కౌసల్యకాలనీ, మల్లంపేట్ 11కేవీ ఫీడర్స్ 15-30 నుండి 17-00 గంటల వరకు బ్లాక్ డిమాండ్ కాలనీ, రెయిన్బోకాలనీ, కెఆర్సిఆర్ కాలనీలలో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని, ఇందుకు ప్రజల సహకరించాలని ఏఈ ప్రణీత్ ప్రణవ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## ఈనెల 24వ తేదిన రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించే పాలిటెక్నిక్ ప్రవేశ పరీక్షకు అన్ని ఏర్పాట్లు పూర్తి-కో-ఆర్డినేటర్ ఎం. సైదులు

సిటీబ్యూరో,మేజర్న్యూస్ః ఈనెల 24వ తేదిన రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించే పాలిటెక్నిక్ ప్రవేశ పరీక్ష-2024 నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జూ పార్కులోని కులీ కుతుబ్ షా ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల కో-ఆర్డినేటర్ ఎం. సైదులు ఓ ప్రకటనలో తెలిపారు. పాత బస్తీ ప్రాంతంలో మొత్తం 4 పరీక్ష కేంద్రాలకు 2200 మంది విద్యార్థిని,విద్యార్థులు హాజరుఅవుతున్నారని,ఈ పరీక్ష ఉదయం 10.00 గంటలనుంచి మధ్యాహ్నం 1.30 గంటలవరకు జరుగుతుందన్నారు. విద్యార్థులందరు ఉదయం 9.30 గంటలలోపు పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని, ఉదయం 10.00 గంటలకు పరీక్ష కేంద్రంలోకి అనుమతిస్తారని, ఆ తర్వాత ఒక్క నిమిషం ఆలస్యం అయినా పరీక్ష కేంద్రంలోకి అనుమతి ఉండదన్నారు. విద్యార్థులందరు తమ హాల్ టిక్కెట్లను వెస్సైడ్నుంచి డౌన్లోడ్ చేసుకోవాలని, ప్రతి విద్యార్థి తప్పనిసరిగ్గా హాల్ టిక్కెట్,పెన్సిల్,బ్లూ/బ్లాక్ పెన్ను తీసుకుని రావాలన్నారు. మొబైల్ ఫోన్,క్యాలుకులేటర్లాంటి ఏలక్ట్రానిక్ వస్తువులను ఏమాత్రం అనుమతించరని, విద్యార్థులకు పరిశుద్ధమైన తాగునీరును అందుబాటులో ఉంచినట్లు, పరీక్ష మధ్యలో విద్యార్థులను టాయిలెట్కు అనుమతించడం జరుగుతుందన్నారు. పరీక్ష సమయం ముగిసిన తర్వాతనే విద్యార్థులను బయటకి అనుమతిస్తారని,అనారోగ్యం,అత్యవసర పరిస్థితుల్లో వైద్య సిబ్బంది సహాయం తీసుకోవాలన్నారు. పాత నగరంలోని బహదూర్పురాలోగల కులీ కుతుబ్ షా ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల, నయాపూల్లోని ప్రభుత్వ సిటీ కాలేజీ, న్యూ మలక్పేట్లోని నవాబ్ షా ఆలం ఖాన్ కాలేజీ ఆఫ్ ఇంజినీరింగ్ కళాశాల, బహదూర్పురాలోని ది ప్రొగ్రెసివ్ హైస్కూల్లను ప్రవేశ పరీక్ష కేంద్రాలుగా ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు.

## అమ్మ ఆదర్శ పాఠశాలల్లో చేపట్టిన పనులను

# త్వరగా పూర్తి చేయాలి

**మొదటి పేజీ తరువాయి :** అక్కడినుంచి ఆయన కాచిగూడ ప్రభుత్వ పాఠశాలను సందర్శించి,అక్కడ నిర్మిస్తున్న టాయిలెట్,వాటర్ స్లమ్ను పరిశీలించారు. పాఠశాల ముందు పాఠశాల పేరు ఉన్న బోర్డును ఏర్పాటు చేయాలని, పాఠశాల ఆవరణలో మొక్కలు నాటాలని,రైలింగ్ స్టీన్లెస్ స్టీల్తో ఏర్పాటు చేయాలని పాఠశాలలో ఉన్న స్క్రాప్ను వెంటనే తొలగించాలని అధికారులను ఆదేశించారు. పాఠశాలలో తలుపులు,కిటికీలు,ఫ్యాన్స్,ట్యూబ్స్ ఏర్పాటు చేయాలని, మరమ్మతు పనులను త్వరగా పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి కె.రోహిణి, ఈ.ఈ. షఫీమియా, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఆర్. లక్ష్మి,అంజిరెడ్డి,అస్రా ఫాతిమా,రాజిరెడ్డి, ఆదర్శ పాఠశాలల కమిటీ సభ్యులు, కాంట్రాక్టర్ తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ డాక్టర్లు అరెస్ట్, రిమాండ్కు తరలింపు




ఎర్రగడ్డ, మేజర్ న్యూస్. ప్రజల అవసరాన్ని అసరాగా చేసుకొని తమ ధనార్జనకు వైద్యులుగా చలామణి అవుతూ పేద ప్రజలను మోసం చేస్తున్న నకిలీ డాక్టర్లను బోరబండ పోలీసులు అదుపులోకి తీసుకొని రిమాండ్కు తరలించారు. వివరాలు.. బోరబండ పోలీసు స్టేషన్ పరిధిలోని ఎన్ఆర్పురం సైట్ =3 లో ఎంతో కాలంగా రాజమౌళి నకిలీ డాక్టర్ అవతారం ఎత్తి వెంకటేశ్వర క్లీనిక్ అను పేరుతో హాసుపత్రిని మొదలు పెట్టాడు అలాగే దగ్గరలో ఉదయ్ కుమార్ అను వ్యక్తి ఎంబీబీఎస్ డాక్టర్ అని చెప్పుకుంటు ఏయూ హెల్త్ కేర్ సెంటర్ ప్రారంభించి వీరిద్దరు తమ దగ్గరకు వస్తున్న స్థానిక ప్రజలకు వైద్యం పేరుపై తమ ఇష్టానుసారం ఏవో మందులు రాస్తు, ఇంజెక్షన్లు ఇస్తు ప్రజల జీవితాలతో చలగటం ఆడుతున్నారన్న సామాచారం అందుకున్న తెలంగాణ స్టేట్ మెడికల్ కౌన్సిల్ రిజిస్ట్రార్ డాక్టర్ రమేష్ శుక్రవారం రెండు చోట్ల ఆకస్మిత తనిఖీలు చేశారు. వారు ఎంబీబీఎస్ సంబంధించి పత్రాలు చూకపోవడంతో పాటు ఇద్దరికి ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేవని గ్రహించిన డా.రమేష్ ఇరువురిపై బోరబండ పీఎస్లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన ఇన్స్పెక్టర్ వీర శేఖర్, ఎస్సై నాగుల్ మీర వారిని పీఎస్కు పిలిపించి విచారించారు. ఎంబీబీఎస్ అలాగే డాక్టర్ అని సూచించే ఎలంటి సర్టిఫికెట్లు ఇద్దరు చూపకపోవడం, ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకపోవడంతో పోలీసులు వారిని అదులోకి తీసుకొని 416, 417 మరియు 420 సెక్షన్లపై కేసు నమోదు చేశారు. తదుపరి విచారణ నిమ్మితం రాజమౌళి, ఉదయ్ కుమార్ను జ్యూడిషల్ కస్టడి కోరుతూ మంగళవారం న్యాయమూర్తి ముందు హాజరు పరచడం జరిగిందని ఇన్స్పెక్టర్ వీర శేఖర్ తెలిపారు.

## నేటి విద్యా వ్యవస్థలో మార్పులు తీసుకురావల్సిన అవశ్యకత ఎంతో ఉంది -ఆల్ ఇండియా రక్షణ సేనా పార్టీ జాతీయ అధ్యక్షులు రామకృష్ణ




సిటీబ్యూరో,మేజర్న్యూస్ః నేటి విద్యా వ్యవస్థలో తగిన మార్పులు తీసుకురావల్సిన ఆవశ్యకత ఎంతో ఉందని, జెఎన్టియు ఫైన్ ఆర్ట్స్ యూనివర్సిటీలో అవకతవకలు జరుగుతున్నాయని ఆల్ ఇండియా రక్షణ సేన పార్టీ జాతీయ అధ్యక్షులు రామకృష్ణ అన్నారు. మంగళవారం ఆయన మాసబ్ట్యాంక్లోని జె.ఎన్టీయు సాంకేతిక విద్యా మండలి చైర్మన్ ప్రొ.లింబాద్రిని ప్రత్యేకంగాకల్సి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ సాంకేతిక విద్యను అభ్యసించిన విద్యార్థులకు ఉద్యోగాలు రాకపోవడంతో వారు గత్యంతరంలేక హోటల్స్లోను,జోమోట,స్విగ్గిలలో పనిచేసుకుంటూ బ్రతుకు జీవనంను కొనసాగిస్తున్నారని ఆయన ఆవేదనను వ్యక్తంచేశారు. 10వ తరగతి పూర్తికాగానే, సాంకేతిక రంగంలో నైపుణ్యత శిక్షణ తీసుకుని,ఉద్యోగాలు చేసేవిధంగా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని,ఈ విషయమైన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్రెడ్డికి తగిన సిఫార్సు చేస్తున్నట్లు ఆయన చెప్పారు. అనంతరం చైర్మన్ లింబాద్రి ప్రసంగిస్తూ యూనివర్సిటీల వి.సి.లపై చర్యలు తీసుకునే అధికారం తనకులేదని,ప్రభుత్వమే తగిన చర్యలు తీసుకోవల్సి ఉంటుందని,ఈ విషయంలో తాను ఏమి చేయలేనని, కేవలం ప్రభుత్వానికి నివేదికను సమర్పిస్తానని ఆయన చెప్పారు. ఈ సమావేశంలో ఆల్ ఇండియా రక్షణ సేనా పార్టీ రాష్ట్ర కన్వీనర్ ఎం. ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

### నర్సింహ్మాస్వామి జన్మదినోత్సవ వేడుకలకు సిద్ధమైన సుల్తాన్ బజార్లోని నర్సింగ్ దేవాలయం



అబిడ్స్ జోన్ ఇన్ఛార్జీ,మేజర్న్యూస్ః సుల్తాన్బజార్లోని చారిత్రాత్మకమైన శ్రీనర్సింగ్ దేవాలయంలో ఈనెల22వ తేదిన నర్సింగ్ జన్మదినోత్సవ వేడుకలకు ఆలయంను సిద్ధం చేసినట్లు ఆలయ కమిటీ బోర్డు ప్రతినిధులు కమల్నారాయణ అగర్వాల్, గోవింద్ రాఠిలు తెలిపారు. బుధవారం ఉదయం ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు,అర్చన పూజ కార్యక్రమాలు, నర్సింగ్ పురాణం కథ,మధ్యాహ్నం జన్మ దినోత్సవ వేడుకల యాత్ర అనంతరం సాయంత్రం పురవీధులగుండా పల్లకి సేవ కార్యక్రమం జరుగుతుందని వారు చెప్పారు. శ్రీనర్సింగ్ భగవాన్ జయంతి వేడుకలకు ఆలయాన్ని విద్యుత్ దీపాలతో,అందంగా తీర్చిదిద్దినట్లు, ప్రతి ఏటా మాదిరిగానే ఈసారికూడ పెద్ద ఏత్తున ఆలయంలో పూర్తి ఏర్పాట్లు చేసినట్లు వారు తెలిపారు. భక్తులకు ఏలాంటి అసౌకర్యం కలుగకుండా అన్ని వసతులు పూర్తి చేసినట్లు వారు పేర్కొన్నారు. భక్తులందరికి తీర్థ,।ప్రసాదాలు,అన్నదాన కార్యక్రమం ఉంటుందని వారు తెలిపారు.

**IN THE COURT OF THE ADDITIONAL JUNIOR CIVIL JUDGE-CUM-VII ADDITIONAL. METROPOLITAN MAGISTRATE; RANGA REDDY DISTRICT, AT HAYATNAGAR**
**O.S.No.367 OF 2024**

Between :
**Sri Lashkar Kranthi Kumar & others ...Plaintiffs**
AND
**The Tahsildhar** Hayathnagar mandal and another **...Defendants**
To,
**All Concerned ..Defendant No.2**

Whereas the plaintiffs have instituted the above suit against you for declaring them as the legal heirs. You are hereby summoned to appear in this court in person or by a pleader duly instructed and able to answer all material questions relating to the suit or who shall be accompanied by some person able to answer all such questions on the 14th JUNE, 2024at 10.30 a.m. in the forenoon to answer the claim and further you are hereby directed to file on that day a written statement of your defence and to produce on the said day all documents in your possession or power upon which you base your defence.
Take notice that in default of your appearance on the day before mentioned the suit will be heard and determined in your absence as exparte.

(BY ORDER OF THE COURT)
**M/s. L. PRADHAN KUMAR**
**Advocates**
Office at # 401, Matrusree Arcade, Street No.1 New Gokhale Nagar, Ramanthapur Hyderabad-500 013.
**Mobile : 988 5463168**

## చెరువుల పునరుద్ధరణ, పరిరక్షణపై ఎన్జిఓ ప్యానెల్ డిస్కషన్లో పాల్గొన్న జిహెచ్ఎంసి కమిషనర్ రోనాల్డ్ రోస్




హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): రాష్ట్ర మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృాఎద్ధి శాఖ ద్వారా హోటల్ తాజ్ లో మున్సిపల్ ఇంజనీర్స్, కమిషనర్లు, టౌన్ ప్లానింగ్ ఎన్.జి.ఓ లతో కలిసి అర్బన్ ప్రాంతాల్లో చెరువుల పరిరక్షణ, వునర్నిర్మాణం పై ఒక రోజు వర్క్ షావు లో ప్యానెల్ డిస్కషన్ లో పలువురు ఎన్.జి.ఓ లతో రోనాల్డ్ రోస్ మోడరేట్ గా వ్యవహరించారు. ఈ సందర్భంగా కమిషనర్ చెరువుల వునరుద్ధరణ, పరిరక్షణ పై ప్రజల భాగస్వామ్యం, ప్రభుత్వ సహకారం పై పలు ఎన్.జి.ఓ ల ప్రతినిధులతో వారు సాధించిన ప్రగతి అనుసరించిన విధానాలు పై అడిగి తెలుసుకున్నారు. ఈ అంశం లో ఎందుకు మీరు ఆసక్తి చూపారు అని ఎన్.జి.ఓ ల ప్రతినిధుల ను కమిషనర్ అడిగి తెలుసుకున్నారు. ధృవాన్స్ ఎన్.జి.ఓ ప్రతినిధి మధులిక, సహే ఎన్.జి.ఓ ప్రతినిధి కల్పన రమేష్, సకి వాటర్ ఎన్.జి.ఓ కె.శర్మ, ఇతర ఎన్.జి.ఓ ప్రతినిధులతో ప్యానెల్ డిస్కషన్ లో పాల్గొన్నారు.




**IN THE HONBLE COURT OF THE VII SPECIAL MAGISTRATE AT VISAKHAPATNAM**
**C.C. 799/2019**

Between :
B. Manohar .. Complainant
And :
Shaik Gouse .. Accused

**NOTICE PROCLAMATION FOR PERSON ABSCONDING U/S. 82& 83 OF CR.P.C**

To :
Shaik Gouse,
S/o. (late) Khadar, Muslim, 38 Years, Flat No. 102, Lakshmi Narasimha Nivas, Manju Sudha Hospital Raod, Opp. Meeseva Vikas Colony, Chaitanyapuri, Hyderabad-60.

please take notice that the above named complainant filed the above C.C against you Under Sec.138 of NI Act, and the matter coming for your apperance and non-bailable warrant issued against you and you are the wanted accused in the above proceedings and stands posted to 29-5-2024, on that day you are personally or through Advocate attend before the above said Honble Court at 10.30 AM in person or duly instructed by the Advocate, failing which the matter will be heard and determined in your absence exparte as per law.

**P.PRADEEP**
**Advocate, VISAKHAPATNAM**
**Cell : 9700200345**

# మెరుగైన సౌకర్యాల కల్పనకు కృషి : కొలన్ శ్రీనివాస్ రెడ్డి





నిజాంపేట్ మేజర్ న్యూస్ : ప్రజా అవసరాలకు అనుగుణంగా మెరుగైన సౌకర్యాల కల్పనకు కృషి చేస్తున్నామని, కాలనీలు, బస్తీల్లో సైతం ప్రజా అవసరాలు తెలుసుకొని అందుకు అనుగుణంగా చర్యలు తీసుకుంటున్నామని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని వివిధ డివిజన్ల ప్రజలు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డిని కలిసి తమ తమ సమస్యలని విన్నవించుకున్నారు. దానికి సానుకూలంగా స్పందించిన ఆయన పరిష్కారం చూపిస్తానని చెప్పారు. **ధ్యానంతో ఆరోగ్యం :** ధ్యానం చేయడం వల్ల మానసికంగా ఆరోగ్యంగా ఉంటామని, ఇది మన ఏకాగ్రతను పెంచుతుందని, ధ్యానం ఒత్తిడిని తగ్గించి మనసు ప్రశాంతంగా ఉంచుతుందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ 27 వ డివిజన్ 139 బూత్ ఇన్ ఛార్జి, ధ్యాన శిక్షకురాలు రమ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డిని పూర్వకంగా కలిసి, శాలువాతో సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రత్నకుమార్, రమేష్ లు పాల్గొన్నారు.

# సౌదీ అరేబియా అధికారులతో చర్చల్లో పాల్గొన్న భారత రాయబారి



హైదరాబాద్, మేజర్ న్యూస్ : సౌదీ అరేబియాలోని భారత రాయబారి డాక్టర్ సుహైల్ అజాజ్ ఖాన్ సోమవారం సౌదీ నో కోడ్ ఇన్నోవేషన్ సదస్సులో పాల్గొన్నారు, అక్కడ ఆయన భారతదేశంలో సాంకేతిక ఆవిష్కరణలు, టెక్ రంగంలో భారత్–సౌదీ సహకారం గురించి మాట్లాడారు.రాయబారి టెక్ ఫోర్జ్ నిర్వహించిన శిఖరాగ్ర సమావేశంలో పాల్గొనే భారతీయ సాంకేతిక సంస్థల నిర్వాహకులను కూడా కలుసుకున్నారు. సాంకేతిక రంగంలో భారతదేశం, గల్ఫ్ దేశాల మధ్య సహకారాన్ని పెంపొందించడానికి, మెరుగైన సినర్జీని సృష్టించడానికి ఆలోచనలను పంచుకున్నారు.సమ్మిట్కు హాజరయ్యే ముందు, ఖాన్ సౌదీ అరేబియాలోని నజ్రాన్ ప్రాంతాన్ని సందర్శించి, స్థానిక పరిపాలనా అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా వారు ద్వైపాక్షిక సహకారంతో పాటు పరస్పర ప్రయోజనాలకు సంబంధించిన ఇతర అంశాలపై చర్చించారు. భారతదేశం, నజ్రాన్ మధ్య బలమైన చారిత్రక సంబంధాలు, ఈ ప్రాంత అభివృద్ధికి భారతీయ సమాజం యొక్క సహకారం, పరస్పర ఆసక్తి ఉన్న ఇతర అంశాలపై చర్చించారు. నజ్రాన్ రీజియన్ గవర్నర్ ప్రిన్స్ జలావి బిన్ అబ్దుల్ అజీజ్ బిన్ ముసైద్ భారత రాయబారిని తన కార్యాలయంలో ఘనంగా స్వాగతించారు. స్వాగత కార్యక్రమంలో ఇరువురి మధ్య స్నేహపూర్వక సంభాషణ అనంతరం సావనీర్లను ఇచ్చిపుచ్చుకున్నారు.



# మీర్‌పేట్ హెచ్‌బి కాలనీ డివిజన్‌లో ఘనంగా రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలు



కాప్రా,మేజర్ న్యూస్..మీర్పేట్ హెచ్ బి కాలనీ అధ్యక్షులు పోలేపక అంజయ్య,నాయకులు జలగం వెంకటేష్ ఆధ్వర్యంలో మంగళవారం రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి పాల్గొని రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేశారు. ఈ కార్యక్రమం లో సీనియర్ కాంగ్రెస్ నాయకులు, వివిధ డివిజన్ల అధ్యక్షులు, మహిళా కాంగ్రెస్ నాయకులు ,ఎస్ .సి .సెల్ ,బి సి సెల్ నాయకులు యూత్, ఎన్ఎస్ యుఐ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కోరిన కోరికలు తీర్చే కొంగు బంగారు తల్లి బల్కంపేట ఎల్లమ్మ తల్లి : రావుల శేషగిరి



గాజులరమారం మేజర్ న్యూస్ : కోరిన కోరికలు తీర్చే కొంగు బంగారు తల్లి బల్కంపేట ఎల్లమ్మ తల్లి అని, ఆ తల్లి ఆశీస్సులతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని కార్పొరేటర్ రావుల శేషగిరి ఆకాంక్షించారు. మంగళవారం బల్కంపేట ఎల్లమ్మ తల్లి ఆలయంలో బీజేపీ గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షులు వాజ్ పాయి నగర్ కుమార్ ఏర్పాటు చేసిన విందులో బిజెపి నాయకులు జిహెచ్ఎంసి కార్పొరేటర్ రావుల శేషగిరి, బీజేపీ జిల్లా కార్యదర్శి గిరివర్ధన్ రెడ్డి, అడ్వకేట్ రవీందర్ రెడ్డి, బీజేపీ నియోజకవర్గం కన్వీనర్ శేఖర్ యాదవ్, రచ్చ చక్రధర్, మురళి కృష్ణ, పద్మ ప్రసాద్, బాబూ చౌదరి పాల్గొన్నారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో నలుగురికి శిక్షతోపాటు జరిమానా

## బహదూర్ పురా ట్రాఫిక్ సీఐ ఎన్.కరుణ కుమార్



చార్మినార్, మేజర్ న్యూస్: బహదూర్ పురా ట్రాఫిక్ పోలీస్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో నలుగురికి కోర్టు శిక్షతోపాటు జరిమానా విధించినట్లు ఇన్ స్పెకర్ట్ ఎన్.కరుణ కుమార్ వెల్లడించారు. ఈ కేసులలోని నలుగురిని కోర్టు దోషులుగా నిర్ధారించిందని ఆయన తెలిపారు. సీఐ ఎన్.కరుణ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం నాంపల్లిలోని ఎంఎం కోర్టు వెంకట్ రెడ్డి అనే వ్యక్తికి డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో పదిరోజుల శిక్షతోపాటు రూ.3,300 జరిమానా, మరో ఇద్దరు వ్యక్తులకు నాలుగు రోజుల శిక్షతోపాటు రూ.3,300 జరిమానా, ఒక వ్యక్తికి రెండు రోజుల శిక్షతోపాటు రూ.2100 జరిమానా విధించినట్లు సీఐ ఎన్.కరుణ కుమార్ వెల్లడించారు.



కాప్రా, మేజర్ న్యూస్. కాప్రా డివిజన్ పరిధిలోని సాయిరాం నగర శ్రీ రేణుకా ఎల్లమ్మ , పోచమ్మ అమ్మవార్ల కళ్యాణము మహోత్సవంలో స్థానిక కార్పొరేటర్ స్వర్ణ రాజ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఆయనకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం ఆయన అన్నదానం కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పాల్గొన్నారు.



కాప్రా,మేజర్ న్యూస్. మీర్పేట్ హెచ్ బీ కాలని డివిజన్ పరిధిలోని ఎన్టీఆర్ నగర్ కాలనీలో డ్రైనేజీ వాటర్ పైకి పొంగుతూ కాలనీ రోడ్లపై చేరి స్థానిక ప్రజలకు ఇబ్బందులు కలుగుతుండడంతో స్థానిక కార్పొరేటర్ జేరిపోతుల ప్రభుదాస్ కాలనీలో పర్యటించి పరిశీలించారు. . అనంతరం ప్రభుదాస్ మాట్లాడుతూ గతంలో వేసిన పైప్ లైన్ సరిపోవట్లేదని దానివల్ల డ్రైనేజీ వాటర్ పైకి పొంగుతూ వ్యర్థాలు రోడ్లపైకి చేరి దుర్వాసన వస్తుంది అలాగే ప్రయాణికులకు, స్థానిక ప్రజలకు చాలా ఇబ్బందిగాను, అసౌకర్యంగాను ఉంటుందని ఈ సమస్యపై తక్షణ చర్యల కొరకు అధికారుల దృష్టికి తీసుకువెళ్లినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో వాటర్ వర్క్స్ మేనేజర్ వేణుగోపాల్, మధు ముదిరాజ్, నాయకులు వాసు చారి, భీమ్ చారి, తదితరులు పాల్గొన్నారు.

# హాకింపేట్ కుంటలో జరిగిన ప్రత్యేక ప్రార్థన కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే అహ్మద్ పాషా ఖాద్రీ



అబిడ్స్ జోన్ ఇన్‌ఛార్జ్,మేజర్‌న్యూస్ః టోలిచౌకి హాకింపేట్ కుంటలోని మహ్మదీయా మజీద్‌లో కార్వాన్ ఏమ్మెల్యే కౌసర్‌మోహియుద్దీన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక ప్రార్థన కార్యక్రమంలో మాజీ ఏమ్మెల్యే అహ్మద్ పాషా ఖాద్రీ పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ ప్రార్థనలో పార్లమెంట్ ఎన్నికల్లో ఏం.పి.గా పోటీ చేసిన మజ్లీస్ పార్టీ అధినేత అసదుద్దీన్ ఓవైసీతోపాటు ఔరంగాబాద్,కిషన్‌గంజ్ లోక్‌సభ నియోజకవర్గాలనుంచి ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులు గెలుపొందాలని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్పొరేటర్లు, పార్టీ నేతలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# భారత్ అభివృద్ధితో పాటు ఆధునిక సాంకేతికతను అందించిన మహనీయుడు రాజీవ్ గాంధీ

## ▶▶ అతి చిన్న వయస్సులోనే ప్రధానిగా రాజీవ్ ▶▶ ఆల్వాల్‌లో ఘనంగా మాజీ ప్రధాని దివంగత రాజీవ్ గాంధీ వర్ధంతి



ఆల్వాల్, మేజర్ న్యూస్ : ఆల్వాల్ లో భారత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ33 వ వర్ధంతి వేడుకలను ఆల్వాల్ కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. మంగళ వారం ఆల్వాల్ సర్కిల్ కాంగ్రెస్ నాయకులు మైనం పల్లి హన్మంత రావు పాత నివాసం లో 133 డివిజన్ కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్ రాజీవగాంధీ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాతల నాటి నుండి రాజకీయ కుటుంబం నుండి వచ్చిన రాజీవ్ గాంధీ, ఆయన సహోదరుడు సంజయ్ గాంధీ లు. వారి విద్యాభ్యాసం పూర్తి చేసుకున్నాక, రాజకీయాలపై ఏ మాత్రం మక్కువ చూపని రాజీవగాంధీ మేఖానికల్ ఇంజనిరింగ్ పూర్తి చేసుకొని, గాలిలో విహరించాలనే తన కోరికను నెరవేర్చుకునేందుకు పరీక్ష రాసి భారత విమానయాణ సంస్థలో పైలేటుగా చేరారు. తనతో కైంబ్రిడ్జి కళాశాలలో చదివిన ఇటలీకి చెందిన సోనియాను వివాహం చేసుకొని ఇద్దరు సంతానం రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలకు జన్మనిచ్చారు. ఢిల్లీలోని ఇందురా గాంధీ పాటే ఉంటున్న రాజీవ్ రాజకీయాల్లో జోక్యమ్ చేసుకోలేదు. అప్పటి ప్రధానిగా స్వర్గీయ ఇందిరాగాంధీ ఎదురుకుంటున్న సవాళ్ళను ఇందిరా పడుతున్న సమయం లో ఆమెకు సహాయకునిగా పని చేస్తూ ఇందిరా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా పనిచేస్తూ పార్టీ పటిస్ఠానికి కృషిచేశారు. ఇందిరా హత్య తరువాత జరిగిన పరిణామలతో పార్టీ పెద్దల ఒత్తిడు లకు లొంగి ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చారన్నారు. అప్పుడు జరిగిన లోకసభా ఎన్నికల్లో 508 ఎంపీ స్థానాల్లో 401సైట్ల అధిక మెజారిటీ తో గెలిచి 40 సంవత్సరాల కె అతి చిన్న వయస్సులో ప్రధానిగా భాధ్యతలు చేపట్టి అనేక విప్లవా త్మక మార్పులు తీసుకు వచ్చారు. 18 సంవత్సరాలకే ఓటు హక్కు కల్పించారు. దేశాన్ని ఆర్థికంగా భాలోపేతం చెయ్యడమేకాక, అభివృాఎద్ధి పథంలో నడిపారు. యువతకు ఉపాధి కల్పనా విషయం లో శ్రద్ధ చూపారు. మొట్టమొదటిసారిగా ఆధునిక శాంకేతికను సాధించిన, కంప్యూటర్ యుగానికి భారత్ లో నాంది పలికిన మేధావి రాజీవ్ అని కొ నియాడారు. శ్రీ లంకలో తమిళ టైగర్ లకు, లంక సైన్యానికి జరుగుతున్నా పోరులో శాంతి నెలకొలిపెందుకు భారత్ సేనలను శ్రీ లంక కు పంపిన రాజీవ్ తమిళ టైగర్ ల ఆగ్రహానికి గురి కావలసిన వచ్చిందని . ఫలితంగా మానవ బాంబు రూపంలో మృాఎత్యువు కౌగిలిలోకి ఒదిగి పోయారు అని, కుటుంబం మొత్తం దేశం కోసం ప్రాణ త్యాగాలు చేసిన ఘనత ఆయన కురుంబానికి దక్కుతుందాన్నారు. కార్యక్రమంలో ఎ, బ్లాక్ అధ్యక్షులు నిమ్మ అశోక్ రెడ్డి, చంద్ర శేకర్, యేస్కె అప్సర్, చి. ఎల్. యాదగిరి, కృాఎష్ణ గౌడ్, బొబ్బిలి సురేందర్ రెడ్డి, భాస్కర్, శివకుమార్, సూర్యకిరణ్, రాజేసింహ రెడ్డి, నాగేశ్వర్ రావు, భల్వంత్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, రఘునాథ్, సంజీవ్ కుమార్, సాయి కుమార్, బాల్ రెడ్డి, రాజయ్య, లు నివాళులర్పించారు.

# రాజేందర్ రెడ్డి భూదాన భూఅక్రమణలపై విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలి

**- తెలంగాణ సర్వోదయ మండలి అధ్యక్షులు ఆర్. శంకర్ నాయక్ డిమాండ్**

హిమాయత్ నగర్,మేజర్ న్యూస్ :భూదాన యజ్ఞ బోర్డు మాజీ చైర్మన్ గున్న రాజేందర్ రెడ్డి భూదాన భూఅక్రమణలపై సిట్టింగ్ జడ్జి చేత విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని తెలంగాణ సర్వోదయ మండలి అధ్యక్షులు ఆర్. శంకర్ నాయక్ డిమాండ్ చేసారు. పేదలకు చెందవలసిన వేల కోట్ల విలువైన భూదాన భూములను అక్రమంగా అమ్ముకొని సొమ్ము చేసుకున్నాడని ఆరోపించారు. నాంపల్లి, గాంధీ భవన్ టిఎస్ఎం రాష్ట్ర కార్యాలయంలో మంగళవారం తెలంగాణ సర్వోదయ మండలి రాష్ట్ర కార్యవర్గ సమావేశం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గిరి ప్రసాద్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానుద్దేశించి ఆర్. శంకర్ నాయక్ ప్రసంగిస్తూ... గున్నరాజేందర్ రెడ్డి భూదాన్ నిబంధనలను ఉల్లంఘించి వందలాది భూదాన్ భూములను కబ్జా చేసేందుకు వినోభా నగర్ డెవలప్‌మెంట్ సొసైటీ, కామధేను డెయిరీ, ఎస్వీఎస్ రైతు డెయిరీ వంటి అనేక బోగస్ సంస్థలను ఏర్పాటు చేసాడని అయన తెలిపారు. భూదాన కుంభకోణానికి సంబంధించి తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో వివిధ పోలీస్ స్టేషన్ లలో గున్నరాజేందర్ రెడ్డి దాదావు వందకు పైగా ఎఫ్ఐఆర్ లు నమోదై కేసులు నడుస్తున్నాయని, కోట్లాది రూపాయల భూదాన భూ కుంభకోణానికి పాల్పడ్డ గున్న రాజేందర్ రెడ్డి అక్రమాలు, క్రిమినల్ చర్యలపై సిబి-సిఐడి విచారణకు సిఫారసు చేస్తూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం నియమించిన మాజీ ఐఏఎస్ అధికారి ఎస్కె సిన్హా టాస్క్ ఫోర్స్ కమిటీ ప్రభుత్వానికి నివేదిక సమర్పించిందని, బిఆర్ఎస్ ప్రభుత్వం ఈ నివేదికను బుట్టదాఖలు చేసిందని మండిపడ్డారు. బిఆర్ఎస్ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల గత పది సంవత్సరలలో ప్రైవేట్ బడా వ్యక్తులు, సంస్థలు, ఇంజనీరింగ్ కాలేజీ లు



వందలాది ఎకరాల భూదాన భూములను కబ్జా చేసారని అన్నారు. నూతన కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే స్పందించి గున్న రాజేందర్ రెడ్డి పై సిట్టింగ్ జడ్జి చేత విచారణ జరిపి కఠిన క్రిమినల్ చెర్యలు తీసుకొని, అయన ఆక్రమించిన భూదాన భూములను తిరిగి స్వాధీనం చేసుకోవాలని, అలాగే ప్రైవేట్ సంస్థలు, వ్యక్తులు కబ్జా చేసిన భూదాన భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి కు విజ్ఞప్తి చేసారు. తెలంగాణ భూదాన యజ్ఞ బోర్డు పునరుద్ధరించి రాష్ట్రంలో ఉన్న భూదాన భూములను నిరు పేదలకు పంపిణి చేయాలనీ ఆర్. శంకర్ నాయక్ ప్రభుత్వాన్ని కోరారు. తెలంగాణ సర్వోదయ మండలి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అకి రెడ్డి, వెంకట్ రామ్ మోహన్ రావు, చుండూరు గోపాల్ రావు, లతక్కా, జోపాక రమేష్, యాదమ్మ, భాస్కర్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# రాబోయే తరాలకు సాధికారత కల్పించడమే లక్ష్యం

**- పెగాసిస్టమ్స్ ఇండియా వైస్ ప్రెసిడెంట్ దీపక్ విశ్వేశ్వరయ్య**

**- ఘనంగా పెగా యూనివర్సిటీ ప్రోగ్రామ్ కాన్క్లేవ్ 2024**



హైదరాబాద్, మేజర్ న్యూస్ :రాబోయే తరాలకు సాధికారత కల్పించడమే లక్ష్యమని పెగాసిస్టమ్స్ ఇండియా ప్లాట్‌ఫారమ్ ఇంజినీరింగ్ వైస్ ప్రెసిడెంట్, సైట్ మేనేజింగ్ డైరెక్టర్ దీపక్ విశ్వేశ్వరయ్య తెలిపారు. హైదరాబాద్‌లో ప్రతిష్టాత్మక పెగా యూనివర్శిటీ ప్రోగ్రామ్ కాన్క్లేవ్ 2024 ఘనంగా నిర్వహించారు. పెగాసిస్టమ్స్, టాలెంట్‌స్ప్రింట్‌తో కలిసి ఆధునిక బూట్‌క్యాంప్‌లు, అత్యాధునిక అభ్యాస కార్యక్రమాలు నిర్వహిస్తుంది. పెగా యూనివర్సిటీ ప్రోగ్రామ్ 2023 – 24 కోహోర్ట్ నుంచి ఇరవై మంది అత్యుత్తమ అవుట్‌గోయింగ్ విద్యార్థులు, ముగ్గురు జెన్ఏఐ బ్లూప్రింట్ పోటీ విజేతలను సత్కరించారు. ఈ సందర్భంగా దీపక్ విశ్వేశ్వరయ్య మాట్లాడుతూ అతిపెద్ద సాంకేతిక సవాళ్లను విప్లవాత్మకంగా మార్చగల సామర్థ్యాన్ని కలిగి ఉన్న విద్యార్థులను చూస్తుంటే గర్వంగా ఉందన్నారు. పెగా ఫ్యూచర్ టెక్నాలజీ కోసం ఒక దృాఎఢమైన టాలెంట్ పైప్‌లైన్, విభిన్నమైన శ్రామికశక్తిని పెంపొందించడంపై దృాఎష్టి పెట్టిందన్నారు. ఈ ప్రోగ్రామ్‌ను అందించడంలో టాలెంట్‌స్ప్రింట్‌తో శాశ్వత భాగస్వామ్యం ద్వారా డైనమిక్ టెక్నాలజీ పరిశ్రమలో వృాఎద్ధి చెందడానికి అవసరమైన నైపుణ్యాలతో




శ్రామిక శక్తిని సమకూర్చేందుకు పెగా కట్టుబడి ఉందన్నారు. తరువాతి తరం సాంకేతిక నిపుణుల కోసం పెట్టుబడులు పెట్టాలని విశ్వసిస్తుందని తెలిపారు. విజయవంతమైన కెరీర్‌ల కోసం నైపుణ్యాలు, అవకాశాలతో సాధికారత కల్పిస్తుందన్నారు. ఈ సందర్భంగా టాలెంట్‌స్ప్రింట్ వ్యవస్థాపక సీఈవో, ఎండీ డాక్టర్ శాంతాను పాల్ మాట్లాడుతూ తదుపరి తరం సాంకేతిక నిపుణులను సాధికారత చేయడంలో భాగంగా పెగా సిస్టమ్స్‌తో సహకరించడం పట్ల గౌరవంగా భావిస్తున్నామన్నారు. భవిష్యత్తులో వచ్చే సాంకేతిక సవాళ్లను ఎదుర్కోగలిగే నైపుణ్యం కలిగిన శ్రామిక శక్తిని పెంపొందించడంపై దృాఎష్టి పెట్టామన్నారు. అభివృాఎద్ధి చెందడానికి అవసరమైన క్లిష్టమైన నైపుణ్యాలతో వ్యక్తులకు సాధికారత కల్పిస్తూ.. సమగ్రమైన, విభిన్నమైన టాలెంట్ పూల్‌ను పెంపొందించడంలో విజయం సాధిస్తున్నామన్నారు. సాంకేతికతపై భవిష్యత్తులో పెట్టుబడి పెట్టడానికి, విజయవంతమైన కెరీర్ మార్గాలను నిర్ధారించడానికి మా ఉమ్మడి అంకితభావాన్ని ప్రతిబింబిస్తుందని తెలిపారు.

# ఇండియన్ ఆయిల్ శ్రీలంకకు ప్రీమియం ఇందనం ఎగుమతి

**- హై ఎండ్ వాహనాల కోసం రూపొందించిన ఎక్స్‌పీ100**





హైదరాబాద్, మేజర్ న్యూస్: ఇండియన్ ఆయిల్ శ్రీలంకకు ప్రీమియం ఇంధనం ఎక్స్‌పీ100ని ఎగుమతి చేస్తుందని ఇండియన్ ఆయిల్ డైరెక్టర్ (మార్కెటింగ్) వీ సతీష్ కుమార్ తెలిపారు. నవీ ముంబైలోని జవహర్‌లాల్ నెహ్రూ పోర్ట్ ట్రస్ట్ (జేఎన్పీటీ) నుంచి సుపీరియర్ 100 ఆక్టేన్ ప్రీమియం ఇంధనం, ఎక్స్‌పీ100ని మొట్టమొదటిసారిగా ఎగుమతి చేసిందన్నారు. ఈ ఇందనం హై ఎండ్ వాహనాల కోసం రూపొందించామన్నారు. ఎక్స్‌పీ100 శ్రీలంకలోని తమ కస్టమర్లకు అత్యుత్తమ పనితీరును అందించడానికి సిద్ధంగా ఉందన్నారు. ఈ మా ఉత్పత్తి శ్రీలంకలో కొత్త మార్కెట్‌ను జయించటానికి బయలుదేరిన ఒక ముఖ్యమైన సందర్భాన్ని సూచిస్తుందని పేర్కొన్నారు. దేశం నుంచి ప్రపంచానికి నాణ్యమైన ఉత్పత్తులను పంపగల సామర్థ్యాన్ని ఇది ప్రదర్శిస్తుందన్నారు. భారతదేశం మొదటిసారి 100 ఆక్టేన్ పెట్రోల్ ఎక్స్‌పీ100 దేశీయంగా అభివృాఎద్ధి చేయబడిందన్నారు. హై ఎండ్ వాహనాల కోసం రూపొందించిన ఎక్స్‌పీ100 అసాధారణమైన యాంటీ నాక్ లక్షణాలు కలవన్నారు. ఇంజిన్ పనితీరు, సున్నితమైన డ్రైవబిలిటీ, మెరుగైన ఇంధనం దీని ప్రత్యేకత అన్నారు. అధిక కంప్రెషన్ రేషియో ఇంజిన్‌లలో ఉద్గారాలను తగ్గిస్తుందమ్నారు. వాహన పనితీరును ఆప్టిమైజ్ చేస్తుందన్నారు. ఐఎస్-2796 స్పెసిఫికేషన్‌లను మించి, ఎక్స్‌పీ100 గణనీయంగా తగ్గిన టెయిల్‌పైప్ ఉద్గారాలతో పర్యావరణ అనుకూల ఇంధనంగా చెప్పవచ్చన్నారు. ఈ సందర్భంగా లంక ఐవోసీ చైర్మన్, (ప్లానింగ్ బిజినెస్ డెవలప్‌మెంట్) డైరెక్టర్ సుజోయ్ చౌదరి మాట్లాడుతూ ఈ ఉత్పత్తి శ్రీలంకకు పంపడంపై ఆనందం వ్యక్తం చేశారు. ఇది చారిత్రాత్మకమైన రోజు అన్నారు. ఈ ఉత్పత్తి విస్తృాఎతంగా ఆమోదం పొందేందుకు సమగ్ర ప్రచారం నిర్వహించనున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జీఎం (ట్రాఫిక్) జేఎన్‌పీఎ, లంక ఐవోసీ బృాఎందం, ఇండియన్ ఆయిల్ ఉద్యోగులు, పోర్ట్ అధికారులు మిస్టర్ గిరీష్ థామస్ పాల్గొన్నారు.

# గీతమ్‌కు సీఎస్ఐఆర్ పరిశోధనా ప్రాజెక్టు



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: భారత ప్రభుత్వ రంగ సంస్థ అయిన సీఎస్ఐఆర్ గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయానికి రూ.25.42 లక్షల పరిశోధనా గ్రాంటును మంజూరు చేసింది. ఈ విషయాన్ని ఉపకులపతి ప్రొఫెసర్ దయానంద సిద్ధవట్టం మంగళవారం విడుదల చేసిన ప్రకటన లో వెల్లడించారు. యాస్పైర్ పథకం కింద మంజూరు చేసిన ఈ ప్రాజెక్టు ద్వారా కాస్కేడ్ ఉత్ప్రేరకము ద్వారా సహాయ ఎంజైమ్. పునరుత్పత్తితో సమన్వయ ఫోటో – లయోక్యాటలిటిక్ హైడ్రోజన్ ఉత్పత్తి కోసం పరిశోధన చేపట్టనున్నట్టు ఆయన తెలియజేశారు. హైదరాబాద్ ప్రాంగణంలోని స్కూల్ ఆఫ్ సైన్స్, రసాయన శాస్త్ర విభాగంలో అసోసియేట్ ప్రొఫెసర్ గా పనిచేస్తున్న డాక్టర్ గౌసియా బేగం ఈ ప్రాజెక్టు కు ప్రధాన పరిశోధకురాలిగా వ్యవహరిస్తారన్నారు. సీఎస్ఐఆర్ ప్రాజెక్టును సాధించిన డాక్టర్ గౌసియా బేగంను ఆయన అభినందిస్తూనే, పరిశోధన ప్రయత్నం యొక్క ప్రాముఖ్యతను ఎత్తిచూపారు. ఈ ప్రాజెక్టు జ్ఞానాన్ని పెంపొందించడానికి, క్లిష్టమైన రంగాలలో పరిశోధన నైపుణ్యాన్ని ప్రోత్సహించడం లో గీతం అంకితభావాన్ని నొక్కి చెబుతుందని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# రాజీవ్‌గాంధీకి కుట్ల నర్సింహ్మా యాదవ్ నివాళులు



వనస్థలిపురం, మేజం ౼న్యూస్ః దివంగత ప్రధాని స్వర్గీయ రాజీఎ ౼గాంధీ వర్ధంతిని పురస్క రించుకొని వనస్థలిపురం రెడ్ వాటర్ ట్యాంక్ వద్ద ఉన్న రాజీవ్ గాంధీ విగ్రహానికి వనస్థలిపురం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అద్యక్షులు కుట్ల నర్సింహ్మా యాదవ్ పూల మాలలు వేసి నివాళ్లు అర్పించారు. దేశం దేశం అభ్యున్నతి కోసరం నిరంతరం పరితపించిన రాజీవ్‌గాంధీని ఈ దేశం ఏనాటికి మరువదని ఈ సందర్భంగా కుట్ల నర్సింహ్మా యాదవ్ అన్నారు. ఆధునిక భారతావనికి పునాదులు వేసి, ఆణగారిన వర్గాల ప్రజల బతుకుల్లో వెలుగులు నింపిన మహా నాయకుడు రాజీవ్‌గాంధీ అని అలాంటి మహనీయులను స్మరించుకుంటు వారి చూపిన మార్గంలో పయనిస్తు దేశ అభ్యున్నతి కోసం నేటి యువత ముందుకు సాగాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు.

# దేశం కోసం ప్రాణత్యాగం చేసిన దేశోద్ధారుకుడు రాజీవ్ గాంధీ : జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి



కందుకూరు, మేజర్‌న్యూస్ ( మే 21): దేశాభివృద్ధికై పరితపించి, దేశం కోసం ప్రాణత్యాగం చేసిన త్యాగశీలి స్వర్గీయ రాజీవ్ గాంధీ అని జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి అన్నారు. మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ 33 వ వర్ధంతిని పురస్కరించుకుని మంగళవారం కందుకూరు మండల కేంద్రంలో రాజీవ్ గాంధీ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. సందర్భంగా జడ్పీటీసీ మాట్లాడుతూ... దేశాన్ని సాంకేతిక రంగంలో పురోగాభివృద్ధి చేసిన ఘనత ఆయనకే దక్కుతుందని పేర్కొన్నారు. అతి పిన్న వయసులో ప్రధానమంత్రి పదవిని చేపట్టి దేశ భవిషత్‌కు బాటలు వేశారని అన్నారు. ఎల్‌టీటీఈ తీవ్రవాదుల మానవ బాంబు దాడలో ప్రాణాలు అర్పించారని, రాజీవ్ గాంధీ వర్ధంతి మే 21 ను తీవ్రవాద వ్యతిరేక దినోత్సవంగా జరుపుకుంటామని వివరించారు. కార్యక్రమంలో సబావత్ కృష్ణానాయక్, రాణప్రతాప్‌రెడ్డి, ఎండి అఫ్జల్‌బేగ్, డిల్లీ శ్రీధర్, సుధాకర్‌రెడ్డి, జగన్, సౌడపు వెంకటేష్ గౌడ్, రామ్‌రెడ్డి, విఘ్నేశ్వర్‌రెడ్డి, జగదీష్ ప్రశాంత్ కుమార్, యుగంధర్ గౌడ్, గణేష్ నాయక్, పాండురంగారెడ్డి, బాబు,అనిల్, శేఖర్, పెరుమల్ల శేఖర్, దేవేందర్, భాస్క్, యాదగిరి,ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ రూల్స్ నిబంధనలను పాటించాలి : ఎస్సై బలరాం నాయక్



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (మే 21 )ప్రతి ఒక్కరూ తప్పకుండా ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించాలని మైనర్లకు వాహనాలు ఇస్తే ట్రాఫిక్ రూల్స్ ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఆమనగల్లు ఎస్సై బలరాం నాయక్ హెచ్చరించారు. మంగళవారం పట్టణకేంద్రంలో ఆటో డ్రైవర్లకు ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆటోలో పరిమితికి మించి ఎక్కువమందిని ప్రయాణికులను ఎక్కించుకుంటే అట్టి ఆటోలను సీజ్ చేస్తామని హెచ్చరించారు. డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్ పత్రాలతో పాటు యూనిఫాం ధరించాలన్నారు. మద్యం సేవించి డ్రైవింగ్ చేస్తే లైసెన్స్ రద్దు తో పాటు జైలు శిక్ష పడుతుందని సూచించారు. ఆటోలో ప్రయాణించే మహిళలపై మర్యాదపూర్వకంగా నడుచుకోవాలన్నారు. గ్రామాల్లో అనుమానాస్పద వ్యక్తులు కనబడితే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. అదే విదంగా బయట వ్యక్తులు బహిరంగంగా ప్రదేశాల్లో వెంచర్లలో రోడ్లపైన యూవకులు. పెద్దలు .ఎవ్వరైనా బయటి ప్రదేశాల్లో మద్యం సేవించిన తాగిన మత్తులో ఎవరికైనా ఆటంకం కల్పించిన వారి పైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్సై బలరాం నాయక్ హెచ్చరించారు.

# పట్టణంలో రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలు



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (మే 21) భారతదేశ మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ నాయకులు జరువుకున్నారు. ఈ సందర్భంగా ఆమనగల్లు మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ చౌరస్తా వద్ద రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ . భారతదేశంలో సాంకేతిక కరణ టెలికాం రంగా సంస్థలను వునాదులు వేసిన భారతరత్న మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ అని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి శ్రీపాతి శ్రీనివాస్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు జగన్, పట్టణ అధ్యక్షులు వస్పుల మనయ్య, జిల్లా కార్యదర్శి కృాఎష్ణ నాయక్, మాజీ మండల అధ్యక్షుడు మండ్లి రాములు, ఎంగలి ప్రసాద్, కాలే మలయ్య, మైసయ్య, అలిమ్, సురేష్ నాయక్, ఖాదర్, శ్రీకాంత్, మైసయ్య,చంద్ర శేఖర్ గౌడ్, ఫరీద్, ఫిరోజ్, హరిలాల్, మహేష్, కుమార్ గౌడ్, కొండల్ రెడ్డి ,సురేష్, రామకృాఎష్ణ, శేఖర్ రెడ్డి, పాల్గొన్నారు.

## అనుమతి లేకుండ తాటి, ఈత చెట్లను నరికితే కఠిన చర్యలు తప్పవు

**- ఎక్సైజ్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ బద్యానాథ్ చౌహాన్**




మాడ్గుల, మేజర్‌న్యూస్ (మే 21): ప్రొహిబీషన్ అండ్ ఎక్సైజ్‌శాఖ అనుమతి లేకుండా తాట, ఈతచెట్లను నరకడం, గెలలను కట్‌చేయడం చట్టవిరుద్ధమని ఆమనగల్లు ఎక్సైజ్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ బద్యానాథ్ చౌహాన్ తెలిపారు. ఆమనగల్లు ఎక్సైజ్ సర్కిల్ పరిధిలోని ఆమనగల్లు, కడ్తాల్, మాడ్గుల, తలకొండపల్లి మండలాల్లో ఎవరైనా అనుమతి లేకుండ ఈత, తాటి చెట్లను నరికినా, గెలలు కట్ చేసినా వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోబడతాయని ఆయన హెచ్చరించారు. ఈ మేరకు మంగళవారం ఆయన మేజర్‌న్యూస్‌తో మాట్లాడుతూ ఇటీవల ఎక్సైజ్ సర్కిల్ పరిధిలోని కొన్ని గ్రామాలలో తాటి, ఈతవనాల తొలగింపు, చెట్లు, గెలలు నరికితే చట్టపరమైన చర్యల గురించి గీతాకార్మికులు, రైతులు, రియల్ వ్యాపారులకు అవగాహన కల్పించడం జరిగిందని తెలిపారు. ఎవరైనా ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా వ్యవరించి తాటి, ఈత వనాలను తొలగించినా, చెట్లు, గెలలను కట్ చేసినా ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

# బాధిత కుటుంబానికి తాజా మాజీ సర్పంచ్ ఎల్.ఎన్.రెడ్డి ఆర్థిక సహాయం

## అధైర్యపడవద్దు అండగా వుంటామని భరోసానిచ్చి రూ. 5వేలు అందజేత



కడ్తాల్, మేజర్‌న్యూస్ (మే 21): కడ్తాల్ మండల కేంద్రానికి చెందిన కేశని జంగయ్య అనారోగ్యంతో బాదపడుతూ హైద్రాబాద్‌లోని నీమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈ మేరకు విషయం తెలుసుకున్న కడ్తాల్ తాజా మాజీ సర్పంచ్, సర్పంచ్‌ల ఫోరమ్ రాష్ట్ర మాజీ అధ్యక్షులు గూడూరు లక్ష్మినర్సింహ్మారెడ్డి మంగళవారం స్థానిక నాయకులతో కలిసి నీమ్స్ ఆసుపత్రికి చేరుకొని బాధితుడు జంగయ్య, కుటుంబీకులను పరామర్శించారు. అధైర్యపడొద్దని, అండగా తానున్నానని భరోసా కల్పించి వైద్య ఖర్చుల నిమిత్తం 5వేల రూపాయలను బాధిత కుటుంబీకులను అందజేశారు. అనంతరం ఆసుపత్రి వైద్యులతో మాట్లాడి జంగయ్యకు మెరుగైన వైద్యం అందించి త్వరగా కోలకునేలా చూడాలని ఎల్.ఎన్ కోరారు. ఈ సందర్భంగా ఆయన మేజర్‌న్యూస్‌తో ఫోన్‌ద్వారా మాట్లాడుతూ ప్రస్తుతం అందుబాటులో ఉన్న ముఖ్యమంత్రి సహాయ నిధికి అధనంగా రెండు లక్షల రూపాయల ఎల్‌ఓసి అందేవిధంగా చూస్తామని బాధితుడికి భరోసానిచ్చినట్లు లక్ష్మినర్సింహ్మారెడ్డి తెలిపారు. బాధితుడు జంగయ్యను పరామర్శించిన వారిలో స్థానిక నాయకులు నాగరాజు తదితరులు ఉన్నారు.

# రాజీవ్ గాంధీ దేశానికి చేసిన సేవలు మరువలేనివి

**జల్ పల్లిలో ఘనంగా రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలు**



జల్ పల్లి, మేజర్ న్యూస్ (మే 21):ప్రధానమంత్రిగా రాజీవ్ గాంధీ దేశానికి చేసిన సేవలు మరువలేనివని జల్ పల్లి మున్సిపాలిటీ కాంగ్రెస్ నాయకులు అన్నారు. రాజీవ్ గాంధీ వర్ధంతిని పురస్కరించుకొని మంగళవారం జల్ పల్లి మున్సిపాలిటీ శ్రీరామ కాలనీలో దివంగత స్వర్గీయ రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు కాంగ్రెస్ నాయకులు.ఈ సందర్భంగా మాట్లాడుతూ.గాంధీ కుటుంబం మొత్తం దేశానికి, దేశ ప్రజల సేవకే అంకితమైందన్నారు. స్వర్గీయ రాజీవ్ గాంధీ భారతదేశ సాంకేతిక అభివృద్ధి ఆధ్యుడు, పరిపాలనలో సంస్కరణలు తెచ్చిన నాయకుడు అని అన్నారు. దేశం కోసం తన ప్రాణాన్ని త్యాగం చేసిన మహనీయుడని,నవభారత నిర్మాత,భారతరత్న దివంగత స్వర్గీయ రాజీవ్ గాంధీ అని అన్నారు.ఈ కార్యక్రమంలో మన్న రవికుమార్,కే శ్రీకాంత్, బాబు, బాలాజీ,మాజీ వార్డ్ మెంబర్ కరుణమ్మ,శాంతమ్మ, డాక్టర్ మనోజ్ కుమార్, ఖడ్గం శ్రీహరి, జర్పాటీఆంజనేయులు, కర్ణాకర్ రెడ్డి,కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ సరఫరాకు అంతరాయం: ఏఈ రమేష్ గౌడ్



కందుకూరు, మేజర్‌న్యూస్ (మే 21): కందుకూరు సబ్‌స్టేషన్‌లో పరిధిలోని కందుకూరు ఫీడర్ పరిధిలో చెట్ల కొమ్మలు తొలగించే పనుల కారణంగా బుధవారం విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ శాఖ ఏఈ రమేష్ గౌడ్ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. కందుకూరు టౌన్,కొత్తగూడ టౌన్, కొత్తూర్ పరిధిలోని రైతులు, వర్తక, వాణిజ్యదారులు, వినియోగదారులకు ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని వినియోగదారులు గమనించి సహకరించాలని ఏఈ కోరారు.

# ఘనంగాగోలి శ్రీనివాసరెడ్డి పుట్టినరోజు వేడుకలు





ఆమనగల్లు, మేజర్ న్యూస్ (మే 21 )తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్, జన హృాఎదయ నేత గోలి శ్రీనివాస్ రెడ్డి పుట్టినరోజు వేడుకలను బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఘనంగా జరువుకున్నారు. బీఆర్ఎస్ పార్టీ యువనేత సతీష్ ఆధ్వర్యంలో బస్టాండ్ సమీపంలో కేక్ కట్ చేసి, సంబారాలు చేసుకున్నారు. అనంతరం నిరుపేద కుటుంబానికి చెందిన రాములమ్మ, మహేశ్వరి లకు 50 కేజీల బియ్యం బస్తాలను అందజేశారు. కార్యక్రమంలో మైనారిటీ నాయకుడు ఖలీల్, రానుంతల మాజీ సర్పంచ్ శ్రీను నాయక్, సైదులు గౌడ్, వెంకటయ్య, మాజీ మార్కెట్ డైరెక్టర్ డేరంగులవెంకటేష్, కిరణ్, సుమన్ నాయక్, కొమ్ము ప్రసాద్, శివ, రమేష్, లడ్డు, రాఘవేందర్, వినయ్, వినోద్, జంగయ్య, మహేష్, భరత్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

ఆమనగల్లు, మేజర్ న్యూస్ (మే 21 )ఆమనగల్ మండలంలోని 33కెవి మరియు 11కెవి ఆకుతోటపల్లి,మరియు 11కేవి కాటన్ మిల్ ( విఠాయి పల్లి) లైన్ లలో చెట్లు తొలగించే కారణముగా బుధవారం విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని కరెంట్ ఏఈ సీతారాములు తెలిపారు. అదేవిధంగా ఆకుతోటపల్లి గ్రామములో ఫీడర్ పైన ఉన్న ఇండస్ట్రీస్ కి ఉదయం 9.00 గం.ల నుండి మధ్యాహ్నం 1.00 గం. ల వరకు విద్యుత్ అంతరాయం ఉంటుందనీ అలాగే 11 కెవి ముర్తుజపల్లి లైన్ లో మధ్యాహ్నం 2:30 నుంచి 5:30 గంటల వరకు విద్యుత్కు అంతరాయం ఉంటుందన్నారు. ప్రజలందరూ గమనించి తమకు సహకరించాలని ఏఈ సీతారాం ఒక ప్రకటనలోకోరారు.

# ఆర్ యు బైయింగ్ రైట్ కొత్త ప్రచారం ప్రారంభించిన ఫ్రీడమ్ ఆయిల్స్




హైదరాబాద్ మేజర్ న్యూస్: ఫ్రీడమ్ హెల్తీ కుకింగ్ ఆయిల్ తమ నూతన ప్రచారం ఆర్ యు బైయింగ్ రైట్ ? (మీరు సరైనది కొనుగోలు చేస్తున్నారా?) ను ప్రారంభించింది. ఒక లీటర్ నూనె పాకెట్ ను కొనుగోలు చేస్తున్న సమయంలో ఆ వంట నూనె పరిమాణాన్ని తనిఖీ చేయడానికి ప్రారంభించిన ధ్యాన్- సే- లిజియే ప్రచారానికి పొడిగింపుగా ఫ్రీడమ్ హెల్తీ కుకింగ్ ఆయిల్ ఈ కొత్త ప్రచారాన్ని ప్రారంభించింది. భారత ప్రభుత్వ వినియోగదారుల వ్యవహారాల మంత్రిత్వ శాఖ నిబంధనల ప్రకారం, ప్రతి 1 లీటర్ సన్‌ఫ్లవర్ ఆయిల్ 910 గ్రాముల నూనెను కలిగి ఉండాలి, అయితే కొన్ని బ్రాండ్‌లు 1 లీటర్ ప్యాక్ లా కనిపించే ప్యాక్‌ను తక్కువ పరిమాణంలో (850-870 గ్రాములు) వంట నూనెతో విక్రయిస్తున్నాయి. ఆర్ యు బైయింగ్ రైట్ ? అనే ప్రచారం, వినియోగదారులను కొనుగోలు చేసే ముందు ప్యాక్‌పై పేర్కొన్న వంట నూనె పరిమాణాన్ని తనిఖీ చేయమని ప్రోత్సహించడం లక్ష్యంగా పెట్టుకుంది, తద్వారా వారు మోసపోకుండా ఉంటారు. ఈ ప్రచారం ప్రజలను 'అవగాహన కలిగి ఉండండి, అప్రమత్తత తో వ్యవహరించండి' అని హెచ్చరిస్తుంది. తక్కువ నూనెతో 1 లీటర్ పౌచ్‌ని పోలి ఉండే నూనె ప్యాక్‌ను కొనుగోలు చేసి మోసపోవద్దని కోరుతుంది. ప్యాక్‌ను తిప్పి, ప్యాక్‌లోని నూనె పరిమాణాన్ని తనిఖీ చేయాలని, ప్యాక్‌పై పేర్కొన్న పరిమాణానికి సరైన ధరను చెల్లించటం మరియు మోసపూరిత ప్రక్రియల బారిన పడకుండా తమను తాము రక్షించుకోవాలని ఇది వినియోగదారులను కోరింది. ఫ్రీడమ్ రిఫైన్డ్ సన్‌ఫ్లవర్ ఆయిల్ యొక్క ప్రతి 1 లీటర్ పౌచ్ లో 910 గ్రాముల శుద్ధి చేసిన సన్‌ఫ్లవర్ ఆయిల్ ఉందనే గ్యారెంటీని కూడా ఈ ప్రచారం హైలైట్ చేస్తుంది. ఈ సందర్భంగా జెమినీ ఎడిబుల్స్ , ఫ్యాట్స్ ఇండియా లిమిటెడ్‌లో సేల్స్ , మార్కెటింగ్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ శ్రీ పి చంద్ర శేఖర రెడ్డి మాట్లాడుతూ, మా ప్రచారం 'ఆర్ యు బైయింగ్ రైట్ ?' వినియోగదారుల సాధికారత పట్ల మా నిబద్ధతను తెలియజేస్తుంది. వినియోగదారులకు వారి హక్కుల గురించి తెలియజేయడం మరియు మార్కెట్‌లో తాము ఏమి కొనుగోలు చేస్తున్నారో వారు అర్థం చేసుకునేందుకు తగిన ప్రయత్నం చేస్తున్నాము. వినియోగదారులు తమను తాము మోసపోకుండా కాపాడుకోవడానికి, ఏదైనా బ్రాండ్ సన్‌ఫ్లవర్ ఆయిల్‌ని కొనుగోలు చేసే ముందు ప్యాక్ లోని వంట నూనె పరిమాణాన్ని తనిఖీ చేయడం అవసరం. ఫ్రీడమ్ హెల్తీ కుకింగ్ ఆయిల్స్ వద్ద మేము ప్రతి 1 లీటర్ పౌచ్‌లో 910 గ్రాముల ఎడిబుల్ ఆయిల్ ఉంటుందని హామీ ఇస్తున్నాము. మీరు కొనుగోలు చేసే ముందు పౌచ్‌లోని నూనె పరిమాణాన్ని తనిఖీ చేయమని వినియోగదారులకు మేము అభ్యర్థిస్తున్నాము - ఎల్లప్పుడూ సరిగ్గా కొనండి అని అన్నారు.

# శ్రీమద్ రామాయణం సీరియల్ ప్రసారం ప్రారంభం




హైదరాబాద్ మేజర్ న్యూస్ : నవ సమాజానికి ఆదర్శవంతమైన విలువలను చాటి చెప్పిన మహా విష్ణువు అవతార గాథే శ్రీ మధ్ రామాయణం. తండ్రి మాట జవదాటని కొడుకుగా, అన్నగా, ఏకపత్నీవ్రతుడిగా ,స్నేహితుడిగా, ప్రజల క్షేమం కోసం ధర్మం తప్పని రాజుగా, అందరికి ఆదర్శంగా నిలిచిన శ్రీరామగాథను ఎన్ని సార్లు చూసినా తనివి తీరదు. ఈ శ్రీమద్ రామాయణం సీరియల్ లో.. శ్రీ రాముని అవతార విశిష్టత,జన్మ వృఎత్తాంతం,...లంకాధిపతి అయిన రావణాసురుడి జన్మ వృఎత్తాంతం మొదలుకుని రామాయణంలోని అన్ని ఘట్టాలను కనులకు కట్టినట్లుగా అద్భుతమైన సాంకేతిక విలువలతో అత్యద్భుతంగా చిత్రీకరించి శ్రీ రామ గాథను జెమిని టివి అభిమాన ప్రేక్షకులందరికి ఎప్పటికి గుర్తుంది పోయేలా అందించడం జరుగుతోంది. వాల్మీకి విరచిత రామాయణం శ్రీమద్ రామాయణంగా సూపర్ గ్రాఫిక్ టెక్నాలజీతో, అనుభవజ్ఞులైన నటీనటుల పెరఫార్మెన్సు తో, మనుసుని ఆకట్టుకునే డైలాగ్స్ తో , ప్రతి తెలుగు ప్రేక్షకుడిని అలరించడానికి మే 27 వ తేదినుండి. సోమవారం నుండి శనివారం వరకు, ప్రతి రోజు సాయంత్రం 6 గంటల 30 నిమిషాలనుండి 7 గంట 30 నిమిషాల వరకు ప్రసారం కానుంది. శ్రీమద్ రామాయణం సీరియల్ ప్రారంభ సందర్భంగా జెమిని టివి, జెమినిలో కాసుల వర్షం అనే కాంటెస్ట్‌ని నిర్వహిస్తోంది. మే 27 నుండి జూన్ 1 వరకు ప్రసారమయ్యే శ్రీమద్ రామాయణం సీరియల్ ఎపిసోడ్స్ లో ఆరు రోజులపాటు అడిగే ప్రశ్నలకు ప్రేక్షకులు మిస్డ్ కాల్ ద్వార సమాధానాలను తెలియజేసి 1000 రూపాయిల నగదు బహుమతిని పొందే అవకాశం ఈ కాంటెస్ట్ ద్వారా లభిస్తుంది. ప్రతి రోజు 500 మంది లక్కీ విజేతలని ఎన్నుకుంటారు. ఈ అవకాశం ఈనెల 27 నుండి జూన్ 01 వరకు మాత్రమే..! ప్రతిరోజు సాయంత్రం 6.30ని.ల నుండి రాత్ర 9 గంటల వరకు జెమిని టివి చూడండి జెమినిలో కాసుల వర్షం కాంటెస్ట్ లో పాల్గొనండి లక్కీ విజేతలుగా నగదు బహుమతిని గెలవండి.

# మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి



బంజారాహిల్స్,మేజర్ న్యూస్: మాజీ ప్రధాని శ్రీ రాజీవ్ గాంధీ గారి వర్ధంతిని పురస్కరించుకొని ఈరోజు సోమాజిగూడ చౌరస్తాలో గల శ్రీ రాజీవ్ గాంధీ విగ్రహానికి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు గౌరవనీయులు శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి , తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జ్ శ్రీమతి దీపా దాస్ మున్షి గారు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు గౌరవనీయులు శ్రీ బట్టి విక్రమార్క గారు, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ అలీ షబ్బీర్ గారు , మాజీ ఎంపీ వి. హనుమంతరావు గారి తో కలిసి నివాళులర్పించిన టిపిసిసి ప్రధాన కార్యదర్శి శ్రీమతి పి. విజయ రెడ్డి (కంటెస్టెడ్ ఎమ్మెల్యేమరియు ఇంచార్జ ఖైరతాబాద్ నియోజకవర్గం)కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై అవగాహన అవసరం

**- బంధన్ మ్యూచువల్ ఫండ్ ఈక్విటీస్ హెడ్ మనీష్ గున్వానీ**



హైదరాబాద్, మేజర్ న్యూస్: ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై అవగాహన కలిగి ఉండాలని బంధన్ మ్యూచువల్ ఫండ్ ఈక్విటీస్ హెడ్ మనీష్ గున్వానీ తెలిపారు. 2024 నాటి అనిశ్చితులను నావిగేట్ చేస్తున్న ప్పుడు.. కచ్చితమైన పోర్ట్‌ఫోలియో నిర్వహణ, ఆర్థిక డైనమిక్స్‌పై అవగాహన కలిగి ఉండటం కీలకమన్నారు. వైవిధ్యభరిత పోర్ట్‌ఫోలియోను నిర్వహిం చడం ద్వారా పెట్టుబడిదారులు మార్కెట్ ఒడిదుడుకులను భరించగలరని పేర్కొన్నారు. నిరంతరం అభివృఎద్ధి చెందుతున్న పెట్టుబడి దీర్ఘకాలిక వృఎద్ధిని నిర్ధారిస్తుందని పేర్కొన్నారు. ఈ ఆర్థిక సంవత్సరం రెండో నెలలోకి అడుగుపెడుతున్నప్పుడు, ప్రపంచ ఈక్విటీ మార్కెట్‌లో ముందున్న అనిశ్చితులు, అవకాశాలను పరిగణనలోకి తీసుకోవడం ముఖ్యమన్నారు. గ్లోబల్ ఎకనామిక్ ల్యాండ్‌స్కేప్‌లలో మార్పులు, మారుతున్న భౌగోళిక రాజకీయ ఒత్తిళ్ల ప్రభావాలలో చిక్కుకోకుండా ఉండటానికి, సమీప భవిష్యత్తులో నావిగేట్ చేయడానికి తగిన పోర్ట్‌ఫోలియో వ్యూహాలను రూపొందించుకోవాలని తెలిపారు.

2024లో గ్లోబల్ ఎకానమీకి మూడు అంశాలు ఉన్నాయన్నారు. సాఫ్ట్ ల్యాండింగ్ (1994-95 సైకిల్) - 2023లో గ్లోబల్ ఎకానమీ అనుసరించి, వృఎద్ధిని దెబ్బతీయకుండా ద్రవ్యోల్బణం తగ్గుతుందని తెలిపారు. ఇది 2024లో మాంద్యంలో పడకుండా ప్రపంచ ఆర్థిక మందగమనాన్ని ఊహించిందన్నారు. భారత ఆర్థిక విభాగ దృఎక్పథాన్ని పరిశీలిస్తే ఆశావాద చిత్రం కనిపిస్తుందన్నారు. సంపన్న వినియోగం (రియల్ ఎస్టేట్, ఆధునిక రిటైల్, హోటళ్లు, విమానయానం మొదలైనవి) దృఎక్పథం బలంగా ఉంది, కానీ అధిక వడ్డీ రేట్లు పెండెంట్-అప్ డిమాండ్ మందగించడం సంభావ్య సవాళ్లను కలిగిస్తుందన్నారు. మరోవైపు మధ్య ఆదాయం, గ్రామీణ వినియోగం (ఎఫ్ఎంసీజీ, 2-వీలర్లు, సిమెంట్, వినియోగదారు మన్నికైనవి మొదలైనవి) బలహీనంగా ఉన్నప్పటికీ, ఎన్నికల వ్యయం, కోవిడ్/ద్రవ్యోల్బణం ప్రభావంతో మెరుగైన అవకాశాలు ఉన్నాయన్నారు. స్థిరమైన ఆర్థిక వ్యవస్థ, ఆశాజనకమైన కరెన్సీ డైనమిక్స్ నుంచి ప్రయోజనం పొందగలరన్నారు. ముఖ్యంగా ఇంటర్నెట్, బీమా వంటి రంగాలలో నాణ్యమైన వృఎద్ధి స్టాక్‌ల వాల్యుయేషన్ సహేతుకంగా కనిపిస్తుందన్నారు.

# హయత్ నగర్ ప్రాంతంలో నేడు విద్యుత్ కు అంతరాయం

కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్; హయత్ నగర్ పరిధిలో 11 ఫీడర్లలో చెట్ల నరికివేత కోసం మరియు కొన్ని చిన్నపాటి నిర్వహణ పనుల కోసం 1 గంట 30 నిమిషాల పాటు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని హయత్నగర్ ఏఈ బి.ఆంజనేయులు తెలిపారు. మంగళ వారం ఆయన మాట్లాడుతూ మతమ్మతుల కారణంగా 11 వీరబద్రనగర్ నుండి 33/11 మదర్ డెయిరీ పరిధిలో సుబోధ కాలనీ, సుబ్రమణ్య కాలనీ, సూర్యనగర్ 11 గంటల నుండి 12:30 గంటల వరకు, 11 వీరబద్రనగర్ నుండి 33/11 మదర్ డెయిరీ పరిధిలో సూర్య నగర్, వీరబద్రనగర్, వుకట్ నగర్ 3 నుంచి 4.30 ప్రాంతంలో, 11 (ఆటోనగర్) 33/11 ఆటోనగర్ నుండిఆల్ ఇండియా రేడియో, హయత్నగర్ ప్రాంతాల్లో 3 నుంచి 4.30 ప్రాంతాల్లో కరెంటు సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందన్నారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

## బజాజ్ ఫైనాన్స్‌తో భాగస్వామ్యానికి టాటా మోటార్స్ ఒప్పందం




హైదరాబాద్, మేజర్ న్యూస్ : డీలర్‌లకు ఫైనాన్సింగ్ ఎంపికలను మెరుగు పరచడానికి అలాగే సులభతరం చేసే ప్రయత్నంలో భాగంగా, భారతదేశంలోని ప్రముఖ ఆటోమోటివ్ తయారీదారు, టాటా మోటార్స్ యొక్క అనుబంధ సంస్థలు - టాటా మోటార్స్ ప్యాసింజర్ వెహికల్స్ టాటా ప్యాసింజర్ ఎలక్ట్రిక్ మొబిలిటీ భారతదేశంలోని అత్యంత వైవిధ్యభరితమైన ఆర్థిక సేవల సమూహాలలో ఒకటైన బజాజ్ ఫిన్‌సర్వ్ లిమిటెడ్‌లో భాగమైన బజాజ్ ఫైనాన్స్‌తో భాగస్వామ్యం కలిగి చేసుకున్నాయి. వారి ప్యాసింజర్, ఎలక్ట్రిక్ వాహనాల డీలర్లకు సప్లై చైన్ ఫైనాన్స్ సొల్యూషన్స్ అందించడానికి, ఈ అవగాహన ఒప్పందం ఎంఓయు ద్వారా, టిఎంపివి, టిపిఈఎం డీలర్‌లకు కనీస కొలేటరల్‌తో నిధులను యాక్సెస్ చేయడంలో సహాయపడటానికి బజాజ్ ఫైనాన్స్ యొక్క విస్తృఎతమైన పరిధిని ఉపయోగించుకోవాలని కంపెనీలు లక్ష్యంగా పెట్టుకున్నాయి. ఈ భాగస్వామ్యానికి సంబంధించిన ఎంఓయు పై మిస్టర్ ధీమన్ గుప్తా, చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్, టాటా ప్యాసింజర్ ఎలక్ట్రిక్ మొబిలిటీ లిమిటెడ్ మరియు డైరెక్టర్, టాటా మోటార్స్ ప్యాసింజర్ వెహికల్స్ లిమిటెడ్ అలాగే మిస్టర్ సిద్ధార్థ భట్, చీఫ్ బిజినెస్ ఆఫీసర్, బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్ సంతకం చేశారు. బజాజ్ ఫైనాన్స్ భారతదేశంలో అత్యంత వైవిధ్యభరితమైన ఎన్ బిఎఫ్ సిలలో ఒకటి, ఇది 83.64 మిలియన్లకు పైగా కస్టమర్‌లకు సేవలు అందిస్తోంది. మార్చి 31, 2024 నాటికి, నిర్వహణలో ఉన్న కంపెనీ ఆస్తులు ఛ3,30,615 కోట్లుగా ఉన్నాయి.

# తాజ్ కృష్ణ హెూటల్‌లో అతిపెద్ద ఫ్యాషన్ లైఫ్ స్టైల్ ఎగ్జిబిషన్ 8వ ఎడిషన్



సోమాజిగూడ/మేజర్ న్యూస్:ఫేర్ మీడియా-ఇండియన్ డిజైనర్స్ హాట్ తన రెండు రోజుల ప్రీమియం ఫ్యాషన్ మరియు లైఫ్‌స్టైల్ ఎగ్జిబిషన్ యొక్క 8వ ఎడిషన్‌ను బంజారా హిల్స్ లోని తాజ్ కృఎష్ణ హోటల్లో ఏర్పాటు చేసింది. ఇండియన్ డిజైనర్స్ హాట్ ఆధ్వర్యం లో ఇక్కడ ప్రదర్శించబడే జీవనశైలి ఉత్పత్తుల శ్రేణితో సందర్శ కులకు ఆనందాన్ని కలిగిస్తోందని నిర్వాహకులు తెలిపారు . మే 21 మరియు 22 తేదీలలో హైదరాబాద్‌లోని ఐకానిక్ తాజ్ కృఎష్ణ హోటల్‌లో రెండు రోజుల పాటు కొన సాగుతుందని తెలిపారు .ఈ బహుళ-ఉత్పత్తి ఎగ్జిబిషన్‌లో కళాత్మక మరియు ప్రత్యేక శ్రేణి ఉత్పత్తులు, జాతి మరియు ఫ్యూజన్ డిజైనర్ దుస్తులు, బహుమతి వస్తువులు, ఆభరణాలు, నార, కుడ్యచిత్రాలు, హస్తకళలు, కళాఖండాలు, మట్టి పాత్రలు, చెక్క శిల్పాలు, క్యూరియస్, క్రిస్టల్, లెదర్, జూట్, సిరామిక్ మరియు మరెన్నో ఉన్నాయనీ నిర్వాహకులు పేర్కొన్నారు.



మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు మిద్దెల జితేందర్ కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్

# రాజీవ్ గాంధీ ఆశయ సాధన కోసం యువత ముందుకు సాగాలి

## కూన శ్రీశైలం గౌడ్



జీడిమెట్ల మేజర్ న్యూస్ : సాంకేతిక విప్లవం ద్వారా భారత దేశాన్ని, ప్రపంచ దేశాలతో పోటీపడే విధంగా పునాదులు వేసిన రాజీవగాంధీ చేసిన సేవలు చిరస్మరణీయమని, రాజీవ్ గాంధీ ఆశయ సాధన కోసం యువత ముందుకు సాగాలని మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ పేర్కొన్నారు. మంగళవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, దివంగత ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ వర్థంతి సందర్భంగా మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ నేత కూన శ్రీశైలం గౌడ్ గాజులరామారంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ దేశానికి చేసిన సేవలను శ్రీశైలం గౌడ్ కొనియాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరా గాంధీ మరణాంతరం అత్యంత క్లిష్ట పరిస్థితుల్లో ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన రాజీవ్ గాంధీ అనతి కాలంలోనే దేశంలో అనేక సంస్కరణలు తీసుకొచ్చి అభివృౄఎద్ధికి బాటలు వేశారని అన్నారు. శాస్త్ర సాంకేతిక రంగాల్లో ఆయన తీసుకొచ్చిన సంస్కరణ మూలంగానే నేడు టెక్నాలజీ ఇంత అభివృౄఎద్ధి చెందిందని, కాంగ్రెస్ హయాంలోని హైదరాబాదులో అనేక కేంద్ర ప్రభుత్వ సంస్థలు ఏర్పాటయ్యాయని, దాని మూలంగానే హైదరాబాద్ విశ్వ నగరంగా మారిందని శ్రీశైలం గౌడ్ అన్నారు. మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ ఆశయాల సాధనకు అనుగుణంగానే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలన సాగుతుందని, రేవంత్ రెడ్డి సారథ్యంలో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే ఆదర్శ రాష్ట్రంగా మారనుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షులు ధమ్మని శ్రవణ్ కుమార్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బండి శ్రీనివాస్ గౌడ్, మాజీ ప్రజా ప్రతినిధులు పాల కృౄఎష్ణ, బొబ్బ రంగారావు, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు లక్ష్మి, సీనియర్ నేతలు ఓరుగంటి కృౄఎష్ణ గౌడ్, బుచ్చిరెడ్డి, రషీద్ బేగ్, సంజీవ రెడ్డి, మోతే శ్రీనివాస్ యాదవ్, ఏర్వ వెంకట్, రమేష్ మంజులకర్, సుశాంత్ గౌడ్, రహ్మతుల్లా, లాయక్, బేకు శ్రీనివాస్, గణేష్, శ్రీధర్ రెడ్డి, శివ, బొబ్బ ప్రసాద్, దుగ్యాల ప్రసాద్, మధు, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# విధులపట్ల నిర్లక్ష్యం వహించిన విద్యా శాఖ అధికారులకు షోకాజ్ నోటీసులు జారీ

## అనుదీప్ దురిశెట్టి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః విధులపట్ల డి.ఈ.ఓ., అసిస్టెంట్ డైరెక్టర్,డిప్యూటీ ఈ.ఓ.బహదూర్‌పురా జోన్ అధికారులకు షోకాజ్ నోటీసులు జారీ చేసినట్లు హైదరాబాద్ జిల్లా కలెక్టరు అనుదీప్ దురిశెట్టి సోమవారం జారీచేసిన ఓ ప్రకటనలో తెలిపారు. జిల్లాలో అమ్మ ఆదర్శ పాఠశాల కార్యక్రం,విద్యార్థులకు స్కూల్ యూనిఫా మ్‌లను కుట్టడం పనుల పురోగతి సరిగ్గా లేనందున, విధులపట్ల నిర్లక్ష్యం వహించిన కారణంగా హైదరాబాద్ జిల్లా విద్యాశాఖాధికారిణి కె.రోహిణి,ఇన్‌ఛార్జ్ డి.ఈ.ఓ. అసిస్టెంట్ డైరెక్టర్ బి. శ్రీనివాస్,బహదూర్‌పురా డిప్యూటీ డి.ఈ.ఓ.లకు షోకాజ్ నోటీసులు జారీ చేయడం జరిగిందన్నారు. విధులపట్ల ఏవరైనా సరే నిర్లక్ష్యం వహించే అధికారులపై కఠిన చర్యలు తప్పదని ఆయన హెచ్చరించారు.

## చిలకలగూడా జీహెచ్‌ఎంసి నాగులూరి పార్కులో

# పలు అభివృద్ధి పనులు ప్రారంభం

## చైర్మన్ నాగులూరి సాయిబాబా



సీతాఫలమండి, మేజర్ న్యూస్: చిలకలగూడా జీహెచ్‌ఎంసి నాగులూరి పార్కులో పలు అభివృద్ధి పనులను నాగులూరి నర్సింహా వెల్ఫేర్ అసోసియేషన్ చైర్మన్ నాలుగూరి సాయిబాబా మంగళవారం ప్రార ంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 20 ఏళ్లుగా పార్కును దత్తత తీసుకుని నిర్వహణ బాధ్యతలు నిర్వహిస్తున్నట్లు వివరించారు. లక్షలాది రూపాయల వ్యయంతో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టామన్నారు. వేసవికాలంలో బోరు ఎండిపోగా మరమ్మత్తులు చేపట్టామని, ఇప్పటికే ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు మరమ్మత్తులతో పాటు నూతనంగా మరికొన్ని కెమెరాలు ఏర్పాటు చేస్తున్నామని, భూగర్భజలాలను పరిరక్షించేందుకు ఇంకుడుగుంతలు నిర్మిస్తున్నామని తెలిపారు. పార్కులో మొక్కలను సంరక్షించి, పచ్చందాలను పెంపొందించేందుకు రెండు లారీల ఎర్ర మట్టితో ప్రత్యేక కార్యాచరణ రూపొందించి అమలు చేస్తున్నామని, పార్కు వాకర్సు, యోగా అభ్యాసకులతో త్వరలో సమావేశం నిర్వహించి సలహాలు, సూచనలు నిర్వహిస్తామని నాలుగూరి నర్సింహా వెల్ఫేర్ అసోసియేషన్ ఛైర్మన్ నాలుగూరి సాయిబాబా తెలిపారు. కార్యక్రమంలో అసోసియేషన్ ప్రతినిధులు తుమ్మ శ్రీను, రాధకృష్ణశర్మ, సతీష్, ఆంజనేయులు, ప్రమోద్, రవిశంకర్, తదితరులు పాల్గొన్నారు.

# బీరం పొలిటికల్ యాక్టివ్ రోల్

## చురుగ్గా కాంగ్రెస్ కార్యక్రమాల్లో పాల్గొన్న బీరం ఇందిరా రెడ్డి



హైదరాబాద్, మేజర్ న్యూస్: బీరం టివి అధినేత బీరం ఇందిరా రెడ్డి పొలిటికల్ గా యాక్టివ్ రోల్ పోషించడానికి శ్రీకారం చుట్టారు. గతంలో భీరం ఇంద్రారెడ్డి స్వచ్ఛంద సేవ సంస్థలు నడిపి చిరంజీవి పిలువుతో ప్రజారాజ్యంలో చేరి ఆ తర్వాత కాంగ్రెస్ పార్టీలో కొనసాగారు. కొంతకాలం బిజెపిలో పని చేసిన భీరం ఇందిరా రెడ్డి ఆ తర్వాత తెలంగాణ రాష్ట్ర సమితిలో చేరారు. పలు రాజకీయ పార్టీలలో కార్పొరేటర్ టికెట్ ఆశించి బంగపడ్డారు. ఆ తర్వాత బీరం దీవిని ప్రారంభించి సామాజిక కోణంలో ప్రజలను చైతన్యవంతులను చేయడానికి విస్తృౄఎతంగా ప్రయత్నించారు. సోషల్ మీడియాను అవపోసన పట్టే విధంగా ప్రయత్నించి తన వంతు బాధ్యతగా బీరం టివిని ముందుకు కొనసాగిస్తున్నారు. అయితే తెలంగాణ రాష్ట్రంలో టిఆర్ఎస్ అధికారం నుండి కోల్పోయి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో బీరం ఇందిరా రెడ్డి పొలిటికల్ రీఎంట్ర ఇచ్చారు ఇందులో భాగంగా మంగళవారం రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా శేరిలింగంపల్లి నియోజకవర్గం లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జ్ వి. జగదీశ్వర్ గౌడ్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.

# షాలో ఆక్విఫర్ ప్రాజెక్టు ద్వారా నగరంలో భూగర్భ జలాలను రీచార్జ్ పైలెట్ ప్రాజెక్టు

## ప్రాజెక్టు దిశా నిర్దేశం చేసిన జిహెచ్‌ఎంసి కమిషనర్ రోనాల్డ్ రోస్



హైదరాబాద్ మేజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి): ప్రస్తుతం నగరంలో భూగర్భ జలాలు అడుగంటి పోవడంతో బోర్లు ఎండిపోతున్నాయి. అదే సమయంలో చిన్నపాటి వర్షానికి నగరంలోని వీధులన్నీ జలమయం అవుతున్నాయి. ఈ సమస్యను పరిష్కరించడానికి కేంద్ర గృౄఎహనిర్మాణ, పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని అమృౄఎత్ పథకంలో భాగంగా జిహెచ్‌ఎంసి లో పైలట్ ప్రాతిపదికన షాలో ఆక్విఫర్ రీఛార్జ్ ప్రాజెక్టును చేపట్టడానికి జిహెచ్‌ఎంసి కమిషనర్ రోనాల్డ్ రోస్ దిశా నిర్దేశం చేశారు. ఈ ప్రాజెక్టును అమలు చేయడానికి ఎన్ ఐ యు ఏ నోడల్ ఏజెన్సీగా ఉన్నది. నగరంలో ఈ ప్రాజెక్టును ప్రయోగాత్మకంగా చేపట్టేందుకు జిహెచ్‌ఎంసి 5 మున్సిపల్ పార్కులను ఎంపిక చేసింది. ఖైరతాబాద్ జోన్ లో కే ఎల్ ఎన్ యాదవ్ పార్క్, శేరిలింగంపల్లి జోన్ లో టెక్నో పార్క్, సికింద్రాబాద్ జోన్ లో ఇందిరా పార్కు, ఎల్బీనగర్ జోన్ లో హబ్సిగూడ లోని కాకతీయ నగర్ కాలనీ పార్క్, సైనిక్ పురి ఈ –సెక్టార్ పార్క్ గుర్తించి అమలు చేయడం జరుగుతున్నది ఈ పార్కులలో 100 నుండి 120 అడుగుల లోతు వరకు షాలో ఆక్విఫర్ ఇంజక్షన్ బోర్వెల్ లను డ్రిల్ చేయడం ఈ ప్రాజెక్టు యొక్క ముఖ్య ఉద్దేశం. లోతులేని జలాశయాలలోని నీటిని బయటికి పంపడం ద్వారా వర్షపాతం ఉన్నప్పుడల్లా భూమిలోని దిగువ పొరలు రీఛార్జ్ చెయ్యబడతాయి. చుట్టుపక్కల వాటర్ షెడ్ నుండి నీటిని సేకరించడం, రీఛార్జ్ పిట్ల ద్వారా నీటిని పంపడం వల్ల భూగర్భంలోని పొరలను ఇది రీఛార్జ్ చేస్తూ నీటి లెవెల్ ని పెంచుతుంది. ఈ ప్రాజెక్టును ది రైన్ వాటర్ ప్రాజెక్ట్ సహాయంతో అమలు చేయబడుతుంది. మంగళవారం నాడు జిహెచ్‌ఎంసి అధికారులు, ఎన్ ఐ యు ఏ ప్రతినిధి, రైన్ వాటర్ ప్రాజెక్ట్ బృౄఎందం తో కలిసి హబ్సిగూడ లోని కాకతీయ నగర్ కాలనీ పార్కులో ఈ ప్రాజెక్టుపై కాలనీ వాసులకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ ప్రాజెక్టు వలన కలిగే ప్రయోజనాలను స్థానికులకు వివరించారు. ఈ పార్కు యొక్క వాటర్ షెడ్ ప్రాంతం 685738 , వాటర్ షెడ్ సామర్థ్యం 44.6 కోట్ల లీటర్లు, వార్షిక వర్షపాతం 53 లక్షల లీటర్లు. అడిషనల్ కమిషనర్ యు.బి.డి డాక్టర్ సునంద రాణి, ఈ ప్రాజెక్టు యొక్క ముఖ్య ఉద్దేశం దీనివల్ల సమాజానికి చేకూరే ప్రయోజనాలు వివరించారు. ది రెయిన్ వాటర్ ప్రాజెక్ట్ బృౄఎందం అధిపతి కల్పన ఈ పార్క్ లో చేపట్టిన సాంకేతిక ఇంటర్వెన్షన్స్, అది రీఛార్జ్ ఎలా అవుతుందో వివరించారు.తద్వారా దీనివల్ల పరిసర ప్రాంతాల్లో భూగర్భ జలాల స్థాయిలు మెరుగుపడతాయని వారు వివరించారు.ఈ కార్యక్రమంలో యు.బి.డి డిప్యూటీ డైరెక్టర్ ఎం. చంద్రశేఖర రావు, ఎన్.ఐ.యు.ఎ ప్రతినిధి అనిరుద్, ఉప్పల్ సర్కిల్ మేనేజర్ ఎ. నరసింహారావు, ది రైన్ వాటర్ ప్రాజెక్ట్ బృౄఎందం, ఇతర జిహెచ్‌ఎంసి అధికారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు ఉత్సాహంగా పాల్గొన్నారు.



సూర్య
సబ్-ఎడిటర్స్ కావలెను
'సూర్య' దినపత్రిక హెడ్ ఆఫీస్‌లో పని చేయుటకు
సబ్-ఎడిటర్స్ మరియు పేజ్ డిజైనర్స్ కావలెను
సంప్రదించవలసిన ఫోన్ నెం.
9494662279
మేనేజర్ - హెచ్ఆర్
సూర్య కార్యాలయం
Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar, Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road, Madhapur, Hyderabad - 500 072